జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :140 పేజీలు 8 వెల : 5 మంగళవారం 31 మార్చి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489




2లో

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలని పథకం మొదలెడితే దాన్నీ పాడు చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంట్లో ఎక్కడికక్కడ విద్యుత్ తయారు చేసుకునే అవకాశం కల్పించాం. ఎస్సీలు, ఎస్టీలకి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకి రూ.20 వేలు రాయితీ ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.

## హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి
# అభివృద్ది

యువత రాజకీయాల్లోకి రావాలి...టిడిపి అవకాశం ఇస్తుంది

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం

సూల్లూరుపేటలో టిడ్కో ఇళ్లను పంపిణీ

రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మందికి సొంతిల్లు

ఇండ్ల పండగ జరుగుతోందన్న సిఎం చంద్రబాబు

గత వైసిపిది పనికిమాలిన ప్రభుత్వం అంటూ విమర్శలు

మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోందని అన్నారు. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం.




2లో

# మూలపేట పోర్టు
## 70శాతం పూర్తి చేశాం

వైసిపి క్రెడిట్ చోరీకి యత్నిస్తోంది

హోంమంత్రి వంగలపూడి అనిత


2లో

# లొంగిపోయిన మవోయిస్ట్ నారాయణరావు

వారికి పరిహారం అందిస్తామన్న డిజిపి

ఎపి నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని ప్రకటన

మావోయిస్ట్ ఉద్యమం క నుమరుగైందన్న నారాయణ



## చివరి ధాన్యం గింజ వరకు
# కొంటాం

8గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు

కోవూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

ఎమ్మెల్యే ప్రశాంతితో కలిసి పరిశీలించిన మంత్రి నాదెండ్ల

నెల్లూరు: చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం అమ్మిన ఎనిమిది గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చూస్తున్నామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలోనూ రైతులు.. డబ్బులు వేగంగా పడుతున్నాయని చెప్పడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా కల్లాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. నెల్లూరు జిల్లా సాగు చాలా ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 40 నుంచి 60 రోజులు ఆలస్యంగా దిగుబడి వచ్చే ప్రాంతమిది అని చెప్పుకొచ్చారు. సోమవారం ఉదయం కోవూరు మండలం ఇనమడుగులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతుల నుంచి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లా నుంచి ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదని, రైతులను నిలువునా ముంచేశారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో అప్పటి నేతలు గోల్‌మాల్ చేసి రూ.82 కోట్ల మేర అవినీతి చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు వ్యవస్థలను క్రమబద్ధీకరిస్తున్నామని చెప్పారు. గత ఏడాది 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, ఈ ఏడాది 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 60 వేల మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. రైతులందరూ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. రైతులకు తేమ సమస్య ఉందని, 22 శాతం తేమ ఉన్నా ధాన్యం తీసుకునేలా ఆదేశాలు ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆధునిక డ్రోన్లు ఇచ్చిన తరహాలో డ్రయర్లు కూడా రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లులన్నీ వెంటనే బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని, అలా చేయని పక్షంలో వాటిని బ్లాక్ లిస్ట్‌లో పెడతామని మంత్రి హెచ్చరించారు. మిల్లర్ల ద
అవకతవకలు, నిర్లక్ష్యం సహించేది లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.


2లో

# బంగారు గని వద్ద దాడి
## 70మంది మృత్యువాత

# లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు


2లో

అందులో ఏం దాచారో బ్యాంకులు చూడవు

లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# చర్చల ద్వారా సమస్యల పరిష్కారం


2లో

ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు

సమాంతర ప్రభుత్వాలు నడిపిన మావోయిస్టులు

నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన


2లో

## పెరంబూర్ నుంచి విజయ్
# నామినేషన్

భారీగా తరలివచ్చిన అభిమానులు

డిఎంకె పాలనలో ప్రజలకు రక్షణ లేదని విమర్శలు

404 కోట్ల స్థిరచరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్ దాఖలు


2లో

# పొంగులేటిని బర్తరఫ్ చేయండి
# గవర్నర్‌కు బిఆర్ఎస్ విజ్ఞప్తి

# పౌర స్వేచ్ఛను హరించే బిల్లు

ఇదొక క్రూరమైన ఆయుధం

విమర్శకుల నోళ్లు మూయించే కుట్ర

హేట్ స్పీచ్ బిల్లుపై కెటిఆర్ విమర్శలు


2లో

ఉదయం

# బంగారు గని వద్ద దాడి

## 70మంది మృత్యువాత

న్యూఢిల్లీ: దక్షిణ సూడాన్ మరోసారి మృత్యుఘోషతో విలవిలలాడిపయింది. రాజధాని జుటా శివార్లలోని ఓ బంగారు గని వద్ద తలెత్తిన వివాదంలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపగా.. 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 'ఓ బంగారు గనిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో 70 మందికిపైగా మరణించారు. అనేక మంది గాయపడ్డారు' అని పోలీసులు తెలిపారు. దక్షిణ సూడాన్ ప్రతిపక్ష పార్టీ 'సూడన్ పీపుల్స్ లిబరేషన్ మూవ్‌మెంట్ ఇన్ అపోజిషన్' ఈ దాడిని ఖండించింది. ప్రభుత్వ బలగాలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డాయని ఆరోపించింది.

## పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

చెన్నై: తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీకి సోమవారంనాడు నామినేషన్ వేశారు. తూర్పు తిరుచ్చి నుంచి కూడా ఆయన పోటీలో ఉన్నారు. పెరంబూర్‌లో నామినేషన్ వేసేందుకు వచ్చిన విజయ్‌ను చూసేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అక్కడకు వచ్చారు. నామినేషన్ అనంతరం పెరంబూర్‌లో ఓపెన్ టాప్ వాహనంలో ప్రచారం సాగించారు. డీఎంకే ఒక దుష్టశక్తి అని మరోసారి విజయ్ విమర్శించారు. డీఎంకే హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మాదకద్రవ్యాల బెడద ఉందని ఉన్నారు. ఈ దుస్థితికి దుష్టశక్తి డీఎంకే, స్టాలిన్ కారణమని విమర్శించారు. తమిళనాడును తాము కాపాడతామని, సాఫీగా తన జీవితం సాగుతున్నప్పటికీ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజాసేవతో వారి రుణం తీర్చుకుంటున్నానని చెప్పారు.

ప్రజలకు తాను అబద్దాలు చెప్పనని, వంచనకు పాల్పడనని విజయ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వాడకాలతో హింసాత్మక దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. డీఎంకే దుష్టశక్తి పాలనలో భద్రత ఉందా? మీ పిల్లలు క్షేమంగా ఉండగలరా? మీరు ప్రశాంతంగా బతకగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని లిక్కర్ కార్పొరేషన్ టీఏఎస్ఎంఏసీలో రూ.1,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంలో భద్రత కానీ, ఉపాధి కానీ లేదని, టీవీకే 'విజిల్' గట్టిగా ఊది డీఎంకేను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇకపోతే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్న టీవీకే అధినేత విజయ్ జోసెఫ్ తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. పెరంబూర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో
పొందుపరిచారు. మొత్తం రూ.404.58 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు డిపాజిట్లు, స్థిరాస్తులు, వాహనాలు వంటి ఇతర వివరాలనూ పొందుపరిచారు. నగదు రూపంలో తన వద్ద రూ.2 లక్షలు, భార్య సంగీత వద్ద రూ.1 లక్ష ఉన్నట్లు విజయ్ తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.213 కోట్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద బీఎండబ్ల్యూ 530, బీఎండబ్ల్యూ ఐ7, టయోటా లెక్సస్ 350, టయోటా వెల్గ÷ర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మారుతీ సుజుకీ స్విఫ్ట్, టీవీఎస్ ఎక్స్‌ఎల్ సూపర్ కూడా ఉన్నట్లు విజయ్ పేర్కొనడం గమనార్హం. వాహనాల మొత్తం విలువ రూ.14.35 కోట్లుగా పేర్కొన్నారు. తన వద్ద 883 గ్రాముల బంగారం విలువ ఉందని, దాని విలువ సుమారు రూ.1.20 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇవి కాకుండా రూ.198 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు విజయ్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో కొన్ని సొంతంగా కొనుగోలు చేసినవి కాగా.. మరికొన్ని వారసత్వంగా సంక్రమించినవి ఉన్నాయి. భార్య సంగీత పేరు మీద రూ.15 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. తనకు అప్పులు ఏవీ లేవని తెలిపారు. స్వయం ఉపాధి, వడ్డీ, ఆస్తుల నుంచి వచ్చే అ÷-దదె ఆదాయాలను తన ప్రధాన ఆదాయ వనరులుగా పేర్కొన్నారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు

న్యూఢిల్లీ: బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన విలువైన వస్తువుల బీమా కవరేజీ కుదరదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. లాకర్లలో దాచిన వస్తువులను బ్యాంకు అధికారులు చూడరని, వాటిని రికార్డు చేయరని స్పష్టం చేశారు. కాబట్టి విలువ ఆధారంగా బీమా కవరేజీ అందించడం సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఈ మేరకు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ఈ అంశాన్ని (ఃజీన్గీ ÷నీఙ్ఞీ।సబ) లేవనెత్తగా ఆర్థిక మంత్రి దీనిపై స్పందించారు. 'లాకర్లలోని వస్తువులను బ్యాంకు సిబ్బంది తనిఖీ చేయలేరు. అలా చేయడం బ్యాంకు రూల్స్‌కి విరుద్ధం. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం.. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకుల్లో మోసాలు వంటి సందర్భాల్లో నష్టం వాటిల్లితే పరిహారం అందిస్తాయి. లాకర్ వార్షిక అ÷-దదెకు 100 రెట్లు పరిహారం చెల్లిస్తున్నాయి' అని ఆమె గుర్తుచేశారు. లాకర్లలోని వస్తువులను బ్యాంకులు తనిఖీలు చేయలేవు కాబట్టి విలువ ఆధారంగా పరిహారం అందించడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి బీమా కవరేజీకి సంబంధించి కొత్త ప్రతిపాదనలేవీ పరిశీలనలో లేవని మంత్రి తెలిపారు.

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

న్యూఢిల్లీ: చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం' అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. 'నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు.

నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. 'రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి.

# పొంగులేటిని బర్తరఫ్ చేయండి

హైదరాబాద్: ప్రతిపక్షాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశంలో సభా సంఘం వేయాలని కోరితే సీఐడీని అడ్డుపెట్టుకుని మంత్రి పొంగులేటిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీ నేతలతో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారి అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. స్వతంత్ర విచారణకు ఆదేశించాలని కోరినట్లు చెప్పారు. మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరామన్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భేటీ అయ్యారు. లోక్ భవన్‌కు వెళ్లిన బీఆర్ఎస్ బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు వినతి పత్రం అందజేశారు. హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. వేల కోట్ల ప్రజా సంపదను మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ ద్వారా కొల్లగొడుతున్నారని బీఆర్ఎస్ శాసన సభా పక్ష బృందం ఆరోపించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీష్ రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఆదివారం కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్
వ్యవహారంపై
అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్ ద్వారా అక్రమ మైనింగ్?కు పాల్పడుతూ ప్రభుత్వానికి ఆదాయానికి గండి కొడుతున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మైనింగ్‌పై వ్యవహారాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

ఈ నేపథ్యంలో గత పదేండ్ల కాలంలో జరిగిన ప్రతి అక్రమ మైనింగ్‌పై పూర్తిస్థాయిలో సీబీ సీ-ఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్టు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.



# హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి

తిరుపతి: రాజధాని అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం అని సిఎం చంద్రబాబు అన్నారు. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్దిదారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మొత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మొదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మొత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపు కుంటున్నాం. ఇది ఒక చరిత్ర. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్దిదారులు కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళ్లు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు. పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ అౖఔ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం. బాగా పనిచేస్తున్న అధికారులను అభినందిస్తాం. పనిచేయని అధికారులతో పని చేయించడం మా బాధ్యతని అన్నారు.




## పౌర స్వేచ్ఛను హరించే బిల్లు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు' పై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును పౌర స్వేచ్ఛను హరించే ఒక 'క్రూరమైన ఆయుధం'గా కేటీఆర్ అభివర్ణించారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం తన విమర్శకుల నోళ్లు మూయించేందుకే ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. 'అమలు యంత్రాంగం ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. ఇది కచ్చితంగా దుర్వినియోగానికి దారితీస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. బిల్లులో ఉపయోగించిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం','సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ పరిమితులు లేవని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ పదజాలాన్ని పొందుపరిచారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలను విమర్శిస్తే వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం పొంచి ఉందన్నారు.

శ్రేయా సింఘల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. కేవలం ప్రత్యక్ష హింసకు ప్రేరేపించే మాటలపైనే నియంత్రణ ఉండాలని, విమర్శ లేదా వ్యంగ్యం శిక్షార్హం కాదని కోర్టు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. ఈ పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(జీ) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవాలంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ చట్టం తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటి..?'అని కేటీఆర్ ప్రశ్నించారు. వెంటనే ఈ బిల్లును పున: పరిశీలించాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అణచివేత ధోరణిని వీడాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆళ్లకు హైకోర్టులో చుక్కెదురు

### మూడు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో వైసీపీ నేత, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని, విజయవాడ ఏసీబీ కోర్టు నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు కేసును బదిలీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ నేత పిటిషన్ వేశారు. అలాగే ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి వేర్వేరుగా వ్యాజ్యాలను దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై హైకోర్టులో విచారణ జరిగింది. దాదాపు మూడు వారాల పాటు విచారణ జరిగిన అనంతరం సోమవారం ఉదయం ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ వ్యాజ్యాలన్నింటినీ కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అలాగే వ్యాజ్యాల విచారణార్హతపై కూడా ఇటీవల న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి. ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఇలాంటి పిటిషన్లకు విచారణార్హత లేదని సిద్దార్థ లూథ్రా వాదించారు. ఈ వాదనలు
పరిగణలోకి తీసుకున్న ఏపీ హైకోర్టు.. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదంటూ వేర్వేరుగా దాఖలు చేసిన మూడు పిటిషన్లను డిస్మిస్ చేసింది.

## నవనీత కృష్ణాలంకారంలో రాములవారు

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం నవనీత కృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఏప్రిల్ 1వ తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్టలో జరిగే శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు 85 వేల తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేశారు. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ 1లో శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్‌ను టీటీడీ ఒక బృహత్కార్యక్రమంగా నిర్వహించింది. ఈ లడ్డూల ప్యాకింగ్ కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి సేవకులు అపార భక్తి, శ్రద్ధలతో పాల్గొన్నారు. తిరుమల ఎస్టేట్స్ అధికారి,డిప్యూటీ ఈవో వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో లడ్డూ ప్యాకింగ్ నిరంతరాయంగా సాగింది. లడ్డూల ప్యాకింగ్, లోడింగ్, రవాణా వంటి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు.

# ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు కట్టిచ్చాం

### విజయవాడలో టిడ్కో ఇళ్ల పంపిణీలో బోండా ఉమ

విజయవాడ:టిడ్కో ఇళ్లలో ఉన్న 10 శాతం వసతులు కూడా సెంట్‌లో కట్టిన ఇళ్లలో లేవని ఎమ్మెల్యే బొండా ఉమ అన్నారు. సోమవారం విజయవాడ సమీపంలోని జక్కంపూడిలో టిడ్కో ఇళ్ల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. ఈ ఇళ్ల నిర్మాణం కోసం గత 5 ఏళ్లలో ఎన్నో బాధలు, కష్టాలు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను ఇచ్చామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లు రద్దు చేసుకోమని బలవంతం చేశారని.. కానీ చాలా మంది ప్రజలు వారి అబద్ధపు మాటలు నమ్మకుండా నిలబడ్డారని ఎమ్మెల్యే బొండా ఉమ తెలిపారు. పార్టీలకు అతీతంగా టిడ్కో ఇళ్లకు లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 2019 - 24 మధ్య జగన్ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. జగన్ వైరస్ వల్ల అన్ని వ్యవస్థలు కుంగిపోయాయని వ్యాఖ్యలు చేశారు. వ్యవస్థలను గాడిలో పెట్టడానికి ఇంత కాలం పట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. సొంత ఇంటిని సాకారం చేస్తున్న ప్రభుత్వానికి కలెక్టర్ లక్ష్మీశా కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్లు, డ్రైనేజ్, నీటి సదుపాయం సహా అన్ని వసతులు కల్పించామని చెప్పారు.

## మూలపేట పోర్టు 70శాతం పూర్తి చేశాం

విజయనగరం: ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్ఠంగా పని చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈవ్ టీజింగ్ జరగకుండా శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూలపేట పోర్టు 70 శాతం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ప్రతీ విషయంలో 'క్రెడిట్' చోరీ చేయాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 'మాది పని చేస్తున్న ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం' అని తేల్చిచెప్పారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని అనిత విమర్శించారు. వైసీపీ వాళ్లు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టే చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. రాజధాని అమరావతిపై మండలిలో కూడా తీర్మానం చేయాలని వైసీపీ నేతలు చెబుతున్నారని.. ఇంతకీ వారు రాజధానిగా అమరావతిని ఒప్పుకుంటున్నారా? లేదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్వాగతిస్తే ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని నిలదీశారు.

## లొంగిపోయిన మవోయిస్ట్ నారాయణరావు

అమరావతి:మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెన్నూరు నారాయణ రావు అలియాస్ సోమన్న ఏపీ డీజీపీ ముందు లొంగిపోయారు. దాదాపు 36 సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన నారాయణ సహా మొత్తం 9 మంది సభ్యులు పోలీసుల ఎదుట లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టుల లొంగుబాటుపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ముగింపు దశకు చేరుకున్నాయని, ఏపీ ఇప్పుడు నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని డిజిపి అన్నారు. అందరి కృషితో ఇది సాధ్యమైంది. కాల్పులు కూడా జరిగాయి, లొంగుబాట్లు కూడా జరిగాయి. మా పిలుపునకు స్పందించి 9 మంది లొంగిపోయారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల సదుపాయాలు అందిస్తామని వెల్లడించారు. చెన్నూరు నారాయణకు ప్రభుత్వం నుంచి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. మిగతా వారికి 24.20 లక్షలు అందిస్తున్నాం' అని చెప్పారు. మావోయిస్టు అగ్రనేత గణపతి కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో లేవని
తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి, భద్రతలు మరింత బలపడుతున్నాయని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టు నారాయణ మాట్లాడుతూ.. గతంలో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయని చెప్పారు. దేశంలో మావోయిస్టు ఉద్యమం ఇప్పుడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సాయుధ పోరాటాన్ని వదిలి.. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని తాను లొంగిపోయినట్లు నారాయణ చెప్పుకొచ్చారు. 1990లో ఉద్యానంలో ప్రజా ఉద్యమానికి ఆకర్షితులు అయ్యాను. అప్పుడే మావోయిస్టు పార్టీలో చేరాను. పార్టీ తీర్మానాలకు అనుకూలంగా పనిచేశాను.

# బేతంచర్లలో ఘనంగా గృహ ప్రవేశాల వేడుక

**లబ్ధిదారులకు నూతన ఇళ్ల అందజేత**

**డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**

డోన్/నంద్యాల, మార్చి 30:-ఉదయం ప్రతినిధి



నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ పరిధిలోని బేతంచర్ల పట్టణం శేషారెడ్డి నగర్‌లో లబ్ధిదారులకు నిర్మించిన నూతన గృహాల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కొత్త ఇళ్లను పొందిన కుటుంబాలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి అర్హ కుటుంబానికి 2029 నాటికి సొంత ఇల్లు కల్పించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా భావిస్తూ గృహనిర్మాణ రంగంలో ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే మొదటి విడతగా 2025 నవంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,00,192 గృహాలను లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వం, రెండో విడతలో భాగంగా మరో 2,50,893 గృహాలను పేద, మధ్యతరగతి కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గృహ వసతి హక్కును ప్రతి కుటుంబానికి అందించడంలో ఇది చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేద

కుటుంబానికి గౌరవప్రదమైన నివాస వసతి కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో సామాజిక సమానత్వం, జీవన ప్రమాణాల మెరుగుదల స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. "ఇల్లు అనేది ఒక కుటుంబానికి భద్రతను, భవిష్యత్తు తరాల అభివృద్ధికి పునాదిని అందిస్తుంది. ఆ పునాదిని బలపరచడమే

ప్రభుత్వ సంకల్పం" అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం - ఎమ్మెల్యే

- పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం

**బేతంచెర్ల : ఉదయం ప్రతినిధి**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు తప్పక మంజూరు చేస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా2.5 లక్షల గృహ ప్రవేశం కార్యక్రమంలోసోమవారం బేతంచెర్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ లోని శేషారెడ్డి నగర్ సమీపంలో కూటమి ప్రభుత్వంలోనిర్మించుకున్న నూతన గృహాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి అవాస్ యోజన ఎన్టీఆర్ గృహ నిర్మాణంలోభాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తామని అన్నారు. అంతరం పట్టణంలో 6వ వార్డు నందు 30 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు డ్రైనేజ్ కాలువల పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ కృష్ణారెడ్డి,ఎంపీడీవో ఫజల్ రహిమాన్,తాసిల్దార్ నాగమణి,నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్,మండల కన్వీనర్ ఎల్లనాగయ్య,పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,భీమేశ్వర్ రెడ్డి,ఆనంద్ రెడ్డి, రవీంద్ర నాయక్,భీమారెడ్డి,హౌసింగ్ ఏఈ కేశాలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి భారీగా టీడీపీలో చేరిక

**బేతంచేర్ల : ఉదయం ప్రతినిధి :**



బేతంచెర్ల పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, ఆధ్వర్యంలోఈరోజు బేతంచర్ల పట్టణంలోని సుబ్బారెడ్డి కాలనీకి చెందిన శ్రీరాములు, సులోచన,వరాలు,లక్ష్మీదేవి,మంగమ్మ తదితరులతో కలిసి సుమారు100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి,పార్టీలోచేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్లనాగయ్య, బుగ్గన ఆనంద రెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,బుగ్గన ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సొంతిల్లు కలను నెరవేర్చిన ప్రభుత్వం -- ఎమ్మిగనూరులో అభివృద్ధికి నూతన దిశ.







**ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి.**

**కర్నూలు, మార్చి:30ఉదయం ప్రతినిధి**

కూటమి ప్రభుత్వం ద్వారా పేదలకు సొంతిల్లు కలను నెరవేర్చిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని శివన్న నగర్‌లో 1008 మంది లబ్ధిదారులకు గృహాల పంపిణీ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి పైలాన్ ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి అనంతరం లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలు మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇంటిని నిర్మించుకున్న వారికి పత్రాలను అందజేసి, టిడ్కో లబ్ది దారులకు మెగా తాళాలను స్థానిక శాసన సభ్యులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి , జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అందజేశారు.

సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... పేదలకు సొంతిల్లు లేని లోటును కూటమి ప్రభుత్వం తీర్చిందని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి నివాస హక్కు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2014-19 కాలంలో ఎమ్మిగనూరు ప్రజలు తనను మొదటిసారిగా శాసనసభ్యునిగా ఎన్నుకున్న సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి మంత్రి దివంగత వివి మోహన్ రెడ్డి హయాంలో ఇళ్లులేని స్థానిక ప్రజలకు వేల సంఖ్యలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని వివరించారు. 2011లో తన తండ్రి మరణానంతరం ఇంటింటికీ తిరిగిన సమయంలో ప్రజలు సొంతిల్లు కోసం చేసిన విన్నపాలు తనను ఎంతో ప్రభావితం చేశాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి ఎమ్మిగనూరుకు దాదాపు నాలుగు వేల టిడ్కో గృహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. 2014-19 కాలంలో సుమారు 80 శాతం గృహ నిర్మాణ పనులు పూర్తిచేసినప్పటికీ, అనంతరం వచ్చిన ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేయకుండా నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో నివసించే ప్రజల్లో అధిక శాతం చేనేత కార్మికులే ఉన్నారని, వారి జీవనోపాధి కోసం మగ్గాలకు ప్రత్యేక స్థలం అవసరమని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి దాదాపు ఒక ఎకరా స్థలాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ గృహాలను మంజూరు చేస్తున్నామని, సామాజిక న్యాయం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని సమగ్ర అభివృద్ధి చేయడానికి పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, పార్కులు వంటి అన్ని అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక సమగ్ర, ఆధునిక నివాస సముదాయంగా ఎదిగి నూతన ఎమ్మిగనూరు గా పేరుగాంచుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి లబ్దిదారునికి దాదాపు రూ.10 లక్షల విలువైన ఇంటిని ఉచితంగా అందిస్తున్నామని, భవిష్యత్తులో 100 అడుగుల వెడల్పు గల రహదారి నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న డంప్ యార్డ్‌ను బనవాసి ప్రాంతానికి తరలించే చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మిగనూరు ప్రజలకు 24 గంటల శుద్ధి చేసిన త్రాగునీరు అందించేందుకు గాజులదిన్నె ప్రాజెక్టు నుండి రూ.156 కోట్లతో టెండర్ ప్రక్రియ జరిగినది, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో నీటి సరఫరా అందించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

## సామూహిక నూతన గృహాల ప్రారంభోత్సవం

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**ఉదయం ప్రతినిధి నందికొట్కూరు మార్చి 30:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సామూహిక నూతన గృహాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం మైనార్టీ కాలనీలో గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో సామూహిక నూతన గృహాల ప్రారంభోత్సవం లో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సూరంద్రనాథ్ రెడ్డి , రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు , సొసైటీ చైర్మన్ గోవిందు, యూనిట్ ఇంచార్జ్ నబి రసూల్, భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఉద్యోగం కుటుంబాన్ని పోషిస్తుంది




ఒక్కరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 కంపెనీల్లో 1125 ఉద్యోగాలను ఈ జాబ్‌మేళా ద్వారా భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. యువతీ, యువకులు తగిన నైపుణ్యాలతో ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఉద్యోగాలు సాధించిన యువత ఆ తర్వాత అదే కంపెనీలో స్థిరంగా ఉద్యోగం చేయాలన్నారు. కంపెనీలో పనికి తగ్గట్టు స్కిల్స్ కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓర్వకల్లుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా కంపెనీలు తీసుకొస్తున్నామన్నారు. జైరాజ్ ఇస్పాత్ కంపెనీని అప్పట్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారని, ఇప్పుడు అదే కంపెనీ మరో రూ.6వేల కోట్లతో పెట్టుబడి పెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అవసరమైన మేరకు ప్రభుత్వ ఉద్యోగాలు సైతం భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కళాశాల ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, ఏపీఐఐసీ డైరెక్టర్ జగదీష్ గుప్తా, డీఎస్పీ మెహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## 4"అంటే కేవలం నగదు బదిలీ కాదు.. భావి తరాల జీవన ప్రమాణాల మార్పు!

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా

కర్నూలు, మార్చి 30:-ఉదయం ప్రతినిధి

'బంగారు కుటుంబాల' అభివృద్ధి అంటే కేవలం నగదు బదిలీ కాదని.. వారి పిల్లల ఉన్నత భవిష్యత్తు, ఆలోచనా విధానం మరియు జీవనశైలిని మెరుగుపరచడమే ా4' కాన్సెప్ట్ అసలు ఉద్దేశ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా వివరించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో "పి4 వార్షికోత్సవ స్వర్ణాంధ్ర ఏ 2047" కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడాది క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన ా4 (ాబఎశ్రీఅఎ-ాతీఅజూవ-ావశీజూశ్రీవ ాఖతీఅవతీంష్త్రఱజూ) కాన్సెప్ట్ ఒక కొత్త కాన్సెప్ట్ అన్నారు. జూ= (జశీతీజూశీతీఏవ ాశీఎఱఖశ్రీ =వంజూశీఅంఱఎఱశ్రీఓఎ) అంటే ఏదైనా అవసరం ఉన్నప్పుడు కేవలం డబ్బు సహాయం చేసి వదిలేయడం అన్నారు. కానీ ా4 కాన్సెప్ట్ అనేది బంగారు కుటుంబాలకు కేవలం డబ్బు సహాయం చేయడం మాత్రమే కాకుండా, వారి పిల్లల భవిష్యత్తు, వారి ఆలోచనా విధానం మరియు జీవనశైలిని మెరుగుపరచడమే ఈ కాన్సెప్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో మార్గదర్శకులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడంలో ఇంకా పెండింగ్ ఉందన్నారు. జిల్లాలో దాదాపు 59,000 మంది బంగారు కుటుంబాలను, కర్నూలు నియోజకవర్గంలో 2,137 బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకోవాల్సి ఉందన్నారు. ఇక్కడ హాజరైన మార్గదర్శులందరూ మీ వారందరికీ దీని యొక్క ప్రాముఖ్యతను వివరించి, దత్తత తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు.. డాక్టర్లు, రియల్టర్లు, వ్యాపారవేత్తలు మరియు బంగారు నగల వ్యాపారుల వద్దకు వెళ్లి ఈ కాన్సెప్ట్ గురించి వివరించి, వారిని భాగస్వాములను చేయాలని మంత్రి సిపిఓ కి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న ధనిక మరియు మధ్యతరగతి వర్గాల వారికి అవగాహన కల్పించేలా టీమ్‌లను పంపాలని మంత్రి సిపిఓ కు సూచించారు. దత్తత తీసుకునే ప్రక్రియలో నిజంగా అర్హులైన వారు ఎవరో గుర్తించి ముందుకు వెళ్లడం చాలా ముఖ్యం అన్నారు. పేదరికం లేని సమాజం సాధించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కర్నూలు అసెంబ్లీ పరిధిలో ఉన్న పెండింగ్ లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటే ఒక రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో మహారాష్ట్ర, గుజరాత్ ఒక ప్రధాన ఉదాహరణ అన్నారు. సింగపూర్, దుబాయ్ వంటి విదేశాలను చూసినా, అక్కడ స్థిరమైన ప్రభుత్వాలు ఉండటం వల్లే అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంక్షోభాలు ఉన్నా, మోదీ గారి నాయకత్వంలో భారతదేశం సురక్షితంగా ఉందన్నారు. ప్రస్తుతం అరబ్ దేశాల నుండి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి చాలా ఆసక్తి చూపిస్తున్నారన్నారు.

## ఆధునిక రాజ్యం,అనాది నాగరికతల యుద్ధం

లాల బెచతౌల ,అల్జీరియన్ చరిత్రకారుడు




"ఓడేవాడి కంటే గెలిచేవాడు శక్తిమంతుడేమీ కానక్కర్లేదు, ఎదురుదెబ్బలకు తట్టుకునే మొండితనం, కష్టాలను ఓర్చుకునే గుణం ఉంటే చాలు.' చీ- ఇబ్న్ ఖల్దూన్, ముకద్దిమా (14వ శతాబ్దం)2026, ఫిబ్రవరి 28 ఉదయం.. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై భారీ వైమానిక దాడులు చేశాయి. 12 గంటల్లో ఇరాన్‌లోని క్షిపణి కేంద్రాలు,అణుకేంద్రాలు, సైనిక స్థావరాలపై 900 సార్లు బాంబుల వర్షం కురిసింది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖమేనీ కుటుంబంతో సహా ప్రాణాలు కోల్పోయారు. ఈ యుద్ధం రెండుమూడు రోజుల్లో ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. పాతిక రోజుల తర్వాత.. హోర్ముజ్ జలసంధి ఇంకా తెరుచుకోలేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదం అంచున నిలబడింది. 1970లలో వచ్చిన రెండు చమురు సంక్షోభాల కంటే ప్రస్తుత పరిస్థితి దారుణంగా ఉందని అంతర్జాతీయ ఇంధన సంస్థ ప్రకటించింది. ఇరాన్ నౌకాదళం నాశనమైనా,నాయకులు హతమైనా, అణుకేంద్రాలపై మూడుసార్లు దాడులు జరిగినా.. ఆ దేశం ఇంకా పాలన సాగిస్తోంది, పోరాడుతోంది. ఇప్పటికీ అంతర్జాతీయ చర్చల్లో తన నిబంధనలనే విధిస్తోంది. మార్చి 22న ట్రంప్-- '48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే,ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లను నాశనం చేస్తాం' అని తన 'ట్రూత్ సోషల్' వేదికగా ఒక వార్నింగ్ ఇచ్చారు. దీనికి ఇరాన్-- 'పర్షియన్ గల్ఫ్ మొత్తం మందుపాతరలతో నింపేస్తామని, చమురు కేంద్రాలన్నింటినీ ధ్వంసం చేస్తామ'ని గట్టిగా బదులిచ్చింది. తను ఇచ్చిన గడువు ముగియడానికి మరో 12 గంటలు ఉందనగా.. అమెరికా, ఇరాన్ మధ్య 'చాలా మంచి, ఉపయోగకరమైన చర్చలు జరిగాయని', అందుకే దాడులను ఐదురోజులు వాయిదా వేస్తున్నానని ట్రంప్ ప్రకటించారు. ఒక మహాసామ్రాజ్యం క్షిపణులను ప్రయోగించింది. ఒక పురాతన నాగరికత ఆ దాష్టీకాన్ని తట్టుకొని నిలబడింది. ఇది ఏడువేల ఏళ్ల చరిత్ర వర్సెస్ రెండువందల ఏళ్ల అధికారం!ఇరాన్ పీఠభూమిలో 7,000 ఏళ్ల నుంచే మానవ ఆవాసం ఉంది. క్రీస్తుపూర్వం 3200 నాటికే అక్కడ ఒక గొప్ప నాగరికత విలసిల్లింది. క్రీస్తుపూర్వం 6వ శతాబ్దంలో 'సైరస్ ది గ్రేట్' పాలనలో పర్షియన్ సామ్రాజ్యం ప్రపంచంలోనే అతిపెద్ద శక్తిగా ఎదిగింది. గ్రీస్, ఈజిప్ట్, టర్కీ, ఇరాక్ నుంచి మన పక్కనే ఉన్న పాకిస్థాన్ వరకు అది విస్తరించింది. క్రీస్తుపూర్వం 539లో,యుద్ధం లేకుండానే బాబిలోన్‌ను సైరస్ జయించారు. అక్కడి ప్రజలే కోట తలుపులు తెరిచి ఆయనకు స్వాగతం పలికారు. ఆ సమయంలో సైరస్ తన ఆజ్ఞను ఒక స్తూపంపై రాయించారు. ప్రస్తుతం బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న ఆ స్తూపాన్ని, 1971లో ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోనే మొదటి మానవ హక్కుల ప్రకటనగా గుర్తించింది. ఆ సైరస్ స్తూపం ప్రకారం.. ఆయన బానిసలందరికీ విముక్తిని, మతస్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించారు. హీబ్రూ బైబిల్‌లో యూదుడు కాని వ్యక్తిని 'మెస్సయ్య' (దేవునిచే ఎన్నుకోబడినవాడు) అని పిలిచారంటే అది కేవలం సైరస్‌ను మాత్రమే. సైరస్ చక్రవర్తి మానవ హక్కుల పత్రాన్ని ప్రకటించిన 2,315 ఏళ్ల తర్వాత (1776లో) పుట్టిన అమెరికా.. ఇప్పుడు అదే నాగరికతను గగనతలం నుంచి నామరూపాలు లేకుండా చేయాలని చూస్తోంది. సైరస్ పత్రం వెలువడిన 2,487 ఏళ్ల తర్వాత (1948లో) ఏర్పడిన ఇజ్రాయెల్.. తన భద్రత పేరుతో ఆ నాగరికతను లొంగ దీసుకోవాలని ప్రయత్నిస్తోంది. పాతికరోజుల పాటు సాగిన ఈ వైమానిక దాడులు ఇరాన్ సుదీర్ఘచరిత్రలో ఒక చేదు అధ్యాయం మాత్రమే. కానీ, అమెరికాకు మాత్రం ఇలాంటి యుద్ధం ఊహకందని విషయం. క్రీస్తుపూర్వం 330లో అలెగ్జాండర్ 'పెర్సెపోలిస్' నగరాన్ని తగులబెట్టాడు. 13వ శతాబ్దంలో మంగోలులు ఇరాన్ నగరాలపై విరుచుకుపడి,కొన్ని ప్రాంతాల్లో ముప్పావు వంతు జనాభాను ఊచకోత కోశారు. ఇక 1953లో బ్రిటన్ కుట్ర పన్ని,ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని మొహమ్మద్ మొసాద్దెగ్‌ను గద్దె దించింది. 1980లో అమెరికా అందించిన ఆయుధాలతో ఇరాక్.. ఇరాన్‌పై ఎనిమిదేళ్ల పాటు సాగించిన యుద్ధంలో లక్షలాది మంది ఇరానీయులు బలయ్యారు. అయినా సరే,ఇరాన్ ఇంకా ఉంది. పర్షియా ఎప్పుడూ ఇక్కడే ఉంది. ఇప్పుడు బాంబుల దాడికి గురవుతున్నది అవిసెన్నా (ఇబ్న్ సీనా) వంటి మహనీయుల నాగరికత. ఆయన రాసిన 'కానన్ ఆఫ్ మెడిసిన్' గ్రంథం ఆరు శతాబ్దాల పాటు యూరప్ విశ్వవిద్యాలయాల్లో ప్రధాన వైద్య పాఠ్యపుస్తకంగా ఉండేది.

## లోకేష్ తప్పు దిద్దుకుంటున్నారా...?

టిడిపి భవిష్యత్తు నాయకుడు, ఐటి, విద్యాశాఖ మంత్రి తాను



చేసిన కొన్ని తప్పులను దిద్దుకుంటున్నారా.. ? అంటే అవుననే సమాధానం వస్తోంది. గత ఎన్నికలకు ముందు కార్యకర్తలకే తాను పెద్దపీట వేస్తానని, వాళ్ల సమస్యలను పట్టించుకుంటానని, కార్యకర్తే పార్టీకి ప్రాణమని చెప్పి, ఎన్నికల్లో కార్యకర్తలను ఉత్సాహపరిచి భారీ విజయాన్ని నమోదు చేసుకున్నారు. అయితే..పార్టీ గెలిచిన తరువాత వారిని పట్టించుకోవడం లేదని, వారిని దరి చేరనీయడం లేదని, వారికి పనులు చేయడం లేదని, విలువ ఇవ్వడం లేదనే ప్రచారం జోరుగా జరిగింది. ఈ రెండేళ్లలో జరిగిన కొన్ని సంఘటనలు కూడా దానికి దోహదం చేశాయి. పార్టీ కార్యకర్తలకే విలువ ఇస్తానన్న లోకేష్ పాలనలో అధికారుల మాటకే పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వచ్చాయి. పొలిటికల్ పాలన ఉంటుందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు దాన్ని విస్మరించి అధికారుల చేతిలో కీలు బొమ్మలా మారారని, ఎంత సేపూ కలెక్టర్ల కాన్ఫిరెన్స్, సమీక్షలు, సమావేశాలంటూ..కాలం వెల్లబుచ్చుతున్నారు తప్ప పార్టీని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు పార్టీ వర్గాల నుంచి బలంగా వచ్చాయి.

## ఉంగుటూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం




నందు నిర్వహిస్తున్న PGRS కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వితో కలిసి పాల్గొన్న ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు....మండలంలో వివిధ గ్రామాల నుండి పలు సమస్యల నిమిత్తం విచ్చేసిన ప్రజాల సమస్యలు తెలుసుకొని, వారి నుండి వినతులను స్వీకరించిన కలెక్టర్ వెట్రి సెల్వి ఎమ్మెల్యేధర్మరాజు ...ఉంగుటూరు మండలం ఉంగుటూరు గ్రామంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. వెట్రి సెల్వితో కలిసి ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ వెట్రిసెల్వి , ఎమ్మెల్యే ధర్మరాజు స్వీకరించి వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రెవెన్యూ సంబంధిత అంశాలు, కొత్త పెన్షన్లకు సంబంధించిన పలు అభ్యర్థనలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ా+=ా కార్యక్రమాన్ని మండల స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గానికి చెందిన జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, మండల రెవెన్యూ అధికారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఉస్మానియా బిస్కెట్ "తింటే నీ ప్రాణం ఉష్ కాకే?

**హైదరాబాద్ ప్రతినిధి,ఉదయం న్యూస్**



హైదరాబాద్ లో కల్తీ ఉస్మానియా బిస్కెట్‌ల తయారీ ముఠా గుట్టు రట్టు,హైదరాబాద్‌లోని బాబుల్ రెడ్డి నగర్, లక్ష్మీగూడలో నాణ్యతలేని సరుకులు, రసాయనాలతో ఉస్మానియా బిస్కెట్ల తయారీ.పక్కా సమాచారంతో బిస్కెట్ల తయారీ కేంద్రంపై ఆకస్మిక దాడులు చేసిన మైలార్‌దేవ్ పల్లి పోలీసులు, హెచ్-ఫాస్ట్ బృందాలు. అపరిశుభ్రత వాతావరణంలో వాటిని తయారుచేస్తున్నారని,కిరాణా షాప్స్, బేకరీలకి వాటిని సరఫరా చేస్తున్నట్టు గుర్తింపు.అరుణ్ కుమార్, మస్తాన్ రెడ్డి, విశాల్ జైన్ అనే ముగ్గురు నిందితుల్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.నకిలీ స్నాక్స్, ఫుడ్ కలర్స్, రసాయనాలు, వాడిన వంట నూనె సహా రూ.3.35 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం.

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



చిన్న యరసాల గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని సాదాసీదాగా, అందంగా నిర్వహించారు ??. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రాంగణాన్ని పూలతో స్వల్పంగా అలంకరించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు ??. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో కల్లూరి కృష్ణారెడ్డి (పోరుమామిళ్ల మిల్ల సింగిల్ విండో అధ్యక్షులు), పెద్దిరెడ్డి వెంకటరెడ్డి (నేటి సంఘ అధ్యక్షులు), కల్లూరి రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్య ఆంజనేయులు, సురే రవి, సుబ్రహ్మణ్యం, భాయి కట్టా సుధాకర్, సురేంద్ర, ఎల్లయ్య తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారుకార్యక్రమం ఉత్సాహంగా సాగి, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు ??.

## కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు ఓ రామచంద్ర రెడ్డి గారు 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల( బి కోడూర్ )**



కోడూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని సాదాసీదాగా కేకును కట్ చేసి ఆనందోత్సవాలతో జరుపుకున్నారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రాంగణాన్ని అలంకరించి పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఓ రామచంద్రారెడ్డి వై కృష్ణయ్య యువ నాయకుడు రాజమోహన్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రుల సంరక్షణ చట్టం బిల్లుకు: తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తల్లిదండ్రుల సంరక్షణ చట్టం బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది. దాంతో ప్రభుత్వ ఉద్యోగుల జవాబుదారీతనం బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపినట్లు అయింది. తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగి వేతనం నుంచి..10 వేల వరకు నేరుగా తల్లిదండ్రుల ఖాతాలో జమయ్యేలా ఈ బిల్లును తీసుకువచ్చారు. ఈ చట్టం పరిధిలోకి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులను తీసుకువస్తూ ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేశారు.

తల్లిదండ్రుల హక్కులు కాపాడాలనే..సీఎం:

తల్లిదండ్రుల సంరక్షణ చట్టం బిల్లుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. తల్లిదండ్రుల కోసం సామాజిక బాధ్యతగా చట్టం తీసుకు వచ్చామన్నారు. తల్లిదండ్రుల హక్కులు కాపాడాలనే చట్టం తెచ్చామని స్పష్టం చేశారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై బిల్లు తేవడం బాధాకరమేనని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. పిల్లలు భక్తితో కాకపోయినా భయంతోనైనా, తల్లిదండ్రులను చూసుకోవాలన్నదే తమ ప్రయత్నమని స్పష్టం చేశారు.

## పేద ప్రజల అభివృద్దే టిడిపి లక్ష్యం:రవీంద్రారెడ్డి

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల (కాశీనాయన**



కాశినాయన మండలం బాలయపల్లె,గంగనపల్లె, ఉప్పులూరు గ్రామాలలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్న నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టిడిపిని స్థాపించారన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమాల్లో కూడా ఎనలేని కీర్తి సాధించారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టిడిపికి దక్కిందన్నారు. ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల పెన్నిధిగా నిలిచారన్నారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాలు, మొదలైన ఏర్పాట్లు చేసిన ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందన్నారు. ఎన్టీ రామారావు స్ఫూర్తితో రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం నూతన వరవడులు సృష్టిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ను స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ పల్లె గ్రామ టిడిపి నాయకులు కృష్ణారెడ్డి,నాగసుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఓబయ్య, గంగనపల్లె టిడిపి నాయకులు రామసుబ్బారెడ్డి, ఎం. సుబ్బయ్య, పీరవలి,అల్లా ప్రకాష్, గుర్రప్పుడు,కొండారెడ్డి రోసిరెడ్డి, ఉప్పులూరు టిడిపి నాయకులు పోలిరెడ్డి, రమణారెడ్డి, కొండారెడ్డి, లింగారెడ్డి, శ్రీను, రోశయ్య తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ బడ్జెట్ ఎవరి ప్రయోజనాల కోసం?

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ పాలకులం కాదు, ప్రజాసేవకులం ఈ మాటలన్నది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. అంతేకాదు,ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాటలోనే తమ ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అవునా,బడ్జెట్ సైజు పెద్దగా పెరగలేదు. ఉన్నదాంట్లో సర్దుబాట్లు. ప్రభుత్వ విధానాల్లో ప్రాథమిక మార్పు ఏమైనా ఉందా, దీర్ఘకాలిక పరిష్కారాలు ఏమి చెప్పారు. ఇదొక భాగం. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. రెండేండ్లు గడిచినా, అమలు పాక్షికమే. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రెండేండ్లల్లో భర్తీ చేసిన ఉద్యోగాలు 67,763. నిర్దిష్ట కాల పరిమితితో జాబ్ కేలండర్ కూడా కావాలన్నారు. ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగులకు నెలకు రూ.4వేలు భృతి, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరణ, పెన్షన్ రూ.4వేలకు పెంపు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు, ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.12వేలు మాటలుగానే మిగిలాయి. పీఆర్సీ, డీఏల కోసం ఉద్యోగులకు నిరాశే మిగిలింది.. విద్యా, వైద్యం, మహిళా, ఇతర సామాజిక తరగతులకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారు. దళితుల బడ్జెట్ రూ.4076 కోట్లు కోత పెట్టింది. దీర్ఘకాలిక పరిష్కారాలు చూపింది కూడా లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయడం, ఇతర సౌకర్యాలు కల్పించడం గురించి మాట్లాడకుండా, కేవలం ఎంపిక చేసిన కొన్ని పాఠశాలలను తెలంగాణ స్కూల్స్ పేరుతో ఊరించారు. 1500 మంది విద్యార్థులతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల గురించి గొప్పలు చెప్పారు అని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేది టిడిపి

**ఉదయం న్యూస్:**



నందమూరి తారకరామారావు 1982 మార్చి 29న స్థాపించిన రాజకీయ పార్టీ తెలుగుదేశం 9 నెలల స్వల్ప వ్యవధిలోని అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించింది. ఆ విధంగా 44 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది దీని పురస్కరించుకొని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం, బ్రాహ్మణ కొట్కూరు గ్రామ బస్టాండ్ సమీపంలో తెలుగుదేశం పార్టీ జెండాను సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరి సర్వోత్తమ్ రెడ్డి ఎగురవేశారు. ఆయనతోపాటు తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీటీసీ మొల్ల ఖాజా మొహిద్దీన్, లాడెన్, బిజ్జుల రాఘవేంద్ర రెడ్డి, నాగ తేజశ్వర్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి ,మందడి నాగేశ్వర్ రెడ్డి, జయాకర్, అల్లా బకాష్ మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు తర్వాత ఎన్టీఆర్ చైతన్య రథం పై ప్రజల వద్దకు వెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా పగలు రాత్రి అనే తేడా లేకుండా 36వేల కిలోమీటర్లు ప్రయాణం చేశారు. అదిలాబాద్ నుంచి అనంతపురం వరకు మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం వెళ్లి ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశారు. వారిలో భరోసానింపారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే తన పార్టీ మూల సిద్ధాంతం అని స్పష్టం చేశారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా అంటూ ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించింది. వయసుతో నిమిత్తం లేకుండా యువత మహిళలు వృద్ధులు ప్రతి ఒక్కరూ చైతన్య రథం వెంట పరుగులు తీశారు. విన్నత్వ ప్రచార శైలి ఉన్నతమైన సిద్ధాంతాలు సామాన్యులు బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన రాజకీయ భాగస్వామ్యం ఉవ్వెత్తున లేచిన తెలుగువారి ఆత్మ గౌరవ భావుట అన్నిటికి మించి ఎన్టీఆర్ నిబద్ధత ఇలా అనేక అంశాలు కలిసి రావడంతో ఎన్నికల్లో తెలుగుదేశం ఘనవిజయం సాధించి, తొలి రోజు నుంచి నేటి వరకు సంక్షేమం అభివృద్ధి పరిపాలన రంగాల్లో పార్టీ ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్టీఆర్ నేతృత్వంలో దాదాపు 7 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు సారథ్యంలో 9 సంవత్సరాలు అధికారంలో కొనసాగిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కడ రాజీ పడకుండా పరిపాలన సాగించింది. ప్రాంతీయ పార్టీ అయినా రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ రాజకీయాలను సైతం శాసించే స్థానానికి చేరుకుంది. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్లో 2014-19 మధ్య ఐదేళ్లు తిరిగి 2024 నుంచి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వడివడిగా ముందుకు తీసుకు వెళుతున్న తెలుగుదేశం పార్టీ అన్ని విధాల ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. ఈ నాలుగున్నర దశాబ్దాల ప్రస్థానంలో తెలుగుదేశం తన మూల సిద్ధాంతంలో ఎటువంటి మార్పు లేకుండా ఎన్టీఆర్ ఆశయాలు చంద్రబాబు విధానాలను కొనసాగిస్తూ నేడు 3.0 అధ్యాయంలోకి ప్రవేశించింది. యువ నేత నారా లోకేష్ ఆధునిక ఆలోచనలకు అనుగుణంగా మరింత వినూత్నంగా ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన తెలుగుదేశం కార్యకర్తలు మాంద్ర శివానందరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో హోరెత్తించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

## బద్వేల్ లో డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి కార్యాలయం వద్ద ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

**బద్వేలు ఆంధ్ర సింహం ప్రతినిధి**



44 ఏండ్ల టిడిపి రాజకీయ ప్రస్థానంలో ప్రతిక్షణం ప్రజాపక్షంగానే రాజకీయాలు చేసిందని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బద్వేల్ ఎన్జీవో కాలనీలోని ఆయన కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. వేలాదిమంది పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ముందుగా టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నటవిఖ్యాత నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడడంలో ఎప్పుడూ ముందుంది అన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ఒక టీడీపీకే సొంతమన్నారు. కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దడం ఒక టిడిపిలోనే సాధ్యమన్నారు. ఒక సామాన్య కార్యకర్తగా ఉన్న తనను జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ గా చేయగలిగారంటే అది టిడిపి పార్టీ తనకిచ్చిన అపూర్వ గౌరవంగా భావిస్తున్నానన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో 25 ఏళ్లగా పార్టీ విజయానికి దూరమైందని రాబోయే కాలంలో పార్టీని బలోపేతం చేసి గెలుపు దిశగా సాగాలని అందుకు ముందుండి నాయకత్వం వహించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి అన్నారు. పనిచేసిన కార్యకర్తను కాపాడుకుంటూ జనంలో పట్టున్న లీడర్లను గౌరవిస్తూ ముందుకు సాగుదామని భవిష్యత్తులో బద్వేల్ లో టిడిపి బలోపేతం దిశగా అడుగులు అడిగేస్తూ ముందుకెళదామని ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇటీవల స్వర్గస్తులైన పార్టీ సీనియర్ నాయకుడు బద్వేల్ మండలం చింతలచెరువుకు చెందిన గాజులపల్లి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అంతకుముందు బద్వేలు ఎన్జీవో కాలనీ నుంచి చింతలచెరువు వరకు భారీ బైకులు కార్లతో ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర హెచ్చరిక జారీ చేయబడింది...

## ఏప్రిల్ 29 నుండి మే 12 వరకు,

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

పోరుమామిళ్ల సర్కిల్ సంబంధించిన ప్రజలందరికీఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదు. ఎందుకంటే ఉష్ణోగ్రత 45లీజ నుండి 55లీజ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండండి మరియు ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయండి. పెరుగు, మజ్జిగ, బేల్ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోండి.చాలా ముఖ్యమైన సమాచారం:పౌర రక్షణ విభాగం ప్రజలు మరియు నివాసితులకు క్రింది సూచనలు చేస్తోంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47లీజ నుండి 55లీజ వరకు పెరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి:కార్లలో ఉంచకూడని వస్తువులు:గ్యాస్ పదార్థాలులైటర్లుకార్బోనేటెడ్ పానీయాలుసుగంధ ద్రవ్యాలు మరియు బ్యాటరీలుగాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచండికారు ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపకండిసాయంత్రం సమయంలోనే ఇంధనం నింపండిఉదయం కారులో ప్రయాణం చేయడం నివారించండిప్రయాణ సమయంలో టైర్లలో అధిక గాలి నింపకండి ఇతర జాగ్రత్తలు:తేళ్లు మరియు పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చు, కాబట్టి జాగ్రత్తగా ఉండండి
ఎక్కువగా నీరు మరియు ద్రవాలు తాగండి
గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దు
విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దుఅవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగించండి
ప్రతి 2--3 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండి బయట ఉష్ణోగ్రత 45--47లీజ ఉన్నప్పుడు, ఇంట్లో చాజని 24--25లీజ వద్ద ఉంచండిఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతిని తప్పించండి.

## గుంతపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల మరియు గ్రామదేవతల నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( బి. కోడూరు)**




బద్వేల్ నియోజకవర్గం, బి.కోడూరు మండలం, గుంతపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల వారి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గౌరవనీయులైన శ్రీ కే. రితేష్ రెడ్డి గారు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, శ్రీ సీతారామచంద్రమూర్తి ఆశీస్సులు పొంది నియోజకవర్గ ప్రజలందరికీ శుభం కలగాలని ప్రార్థించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బి.కోడూరు మండల పార్టీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి గారు, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి , అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి , టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బైసాని ప్రతాపరెడ్డి , వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి , టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి , రైస్ మిల్ దుగ్గిరెడ్డి , రామ్మోహన్ రెడ్డి , కొండా రామచంద్రారెడ్డి , బాల లింగారెడ్డి , లింగారెడ్డి , గోడి రమణారెడ్డి , శేషారెడ్డి మరియు మండల పార్టీ ప్రముఖులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కలసిపాడు మండలంనకు నూతన ఎమ్మార్వో

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( కలసపాడు )**



కడప జిల్లా లోని కలసపాడు మండలానికి ఎమ్మార్వోను కలెక్టర్ గారు నియమించడం అయినది ఈరోజు నూతన ఎమ్మార్వో గా రవీంద్రారెడ్డి గారు బాధ్యతలు చేపట్టినారు. నూతన ఎమ్మార్వో గారు ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానముగా పనిచేసే పేదలకు మంచిగా సేవ చేస్తారని మండల ప్రజలు మరియు నాయకులు ఆశిస్తున్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# బ్రహ్మంగారుని దర్శించుకున్న బుల్లితెర నటులు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



సోమవారం ఉదయం బుల్లితెర నటి నటులు జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సజీవ సమాధి దర్శనం చేసుకున్నారు. అనంతరం మఠాధిపతులు పూజ్యశ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వాములవారిని దర్శించుకుని స్వామివారి దివ్య ఆశీస్సులు తీసుకున్నారు. బుల్లితెర మీద నటించిన నటీనటులలో కుంకుమ పువ్వు సీరియల్ హీరోయిన్ ప్రిన్సీ కృష్ణన్ మరియు కార్తీక దీపం సీరియల్ కో డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి ఇతర క్యారెక్టర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి వారి తమ్ముడు కూడా పాల్గొన్నారు.

# పశువుల కాపరిపై దాడి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా బి. మఠం మండలం రేకలకుంట పంచాయతీ లోని వాంపల్లెచెరువు గ్రామనివాసి అయిన గొల్లపల్లి బాబు తండ్రి అబ్బులయ్య మేకలను పెంచుకుంటూ జీవనాధారం కొనసాగించుకోవాల్సిన పరిస్థితి అయితే నిన్నటి రోజున వాంపల్లె చెరువు సమీపంలో మేకలను మేపుకునే క్రమంలో అక్రమంగా చెరువును ఆక్రమించి రామాపురం గ్రామానికి చెందిన ఆవుల గురయ్య తండ్రి పిల్ల గురయ్య అనే వ్యక్తి ఒక మేకపోతును బందించి కాపలాదారుడిపై దౌర్జన్యం చేశారని ఈరోజు కుడా చెరువు సమీపంలో మేకలను మేపుకుంటుండగా ఒక్కసారి గా ఆవుల గురయ్య బాబు అనే వ్యక్తి మీద రాల్లు కర్రలు తీసుకొని దాడికి ప్రయత్నించారని చెరువు ను ఆక్రమించడమే కాకుండా పశువులు మేపుకోవడానికి చెరువు సమీపంలోనికి వెళ్ళే పశువుల కాపరులపై దాడికి ప్రయత్నిస్తున్నారని, చెరువును కుడా ఆక్రమించి మాపై దౌర్జన్యం చేస్తుంటే మేము ఎలా జీవనంసాగించాలి అని బాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి చెరువును ఆక్రమించిన వ్యక్తుల పై చర్యలు తీసుకొని చెరువును ఆక్రమించడమే కాకుండా మాపై దౌర్జన్యం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శిగా చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి గారు నియమితులైన సందర్భంగా, కడప జిల్లా వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ, లక్ష్మి నారాయణ రెడ్డి గారి కృషికి తగిన ఫలితం దక్కిందని అభినందించారు. ఇదే విధంగా పార్టీ ప్రయోజనాల కోసం డిసి గోవింద రెడ్డి గారు ఆశీషులతో కష్టపడి పనిచేసి, పార్టీకి మరింత సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్ర ఓబుల్ రెడ్డి గారు, చాపాటి సాయి నారాయణ రెడ్డి గారు, చాపాటి నారాయణ రెడ్డి గారు పాల్గొన్నారు.

# డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్నారు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల (బి. కోడూరు )**



కడప జిల్లా బి.కోడూరు మండలం, గుంతపల్లె గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు శ్రీ నాభి శిలా గ్రామ దేవత పెద్దమ్మ తల్లి, పోతురాజు, శ్రీ పోలేరమ్మ తల్లి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సోమవారం హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన శ్రీరాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా:ఓబులాపురం రాజశేఖర్, ఓబుల్‌రెడ్డి రమణారెడ్డి, మన్నే రాజశేఖర్ రెడ్డి, గోడి రమణా రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి, పల్లె రమేష్ రెడ్డి, మాచుపల్లి కృష్ణారెడ్డి,చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి, పామూరి బాలిరెడ్డి, ఓబులరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సిమెంట్ సుబ్బారెడ్డి, సాంబశివరెడ్డి,అలాగే గుంతపల్లె టీడీపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాఘవ రెడ్డి, రామసుబ్బారెడ్డి, నారాయణ రెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, జమాల్ రెడ్డి, వీరశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హర్షవర్ధన్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చల్లబసాయపల్లె లోనేడు రైతు సేవ కేంద్రం, హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవం.

**- మాజీ సర్పంచ్, కాంట్రాక్టర్ సంఘన హరినాధరెడ్డి**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



మండలంలోని చల్లభసాయపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవ కేంద్రం, హెల్త్ సెంటర్లను కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవింద్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు చల్లబసాయ పల్లె మాజీ సర్పంచ్, కాంట్రాక్టర్ సంఘన హరినాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని చల్లబసాయపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవకేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్ నూతన భవనం లను మంగళవారం ఎంపీ, జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఉదయం 8.5గంటలకు ప్రారంభోత్సవం చేస్తున్నట్లు అయన తెలిపారు. కావున సంబంధిత అధికారులు మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరుకావాలని హరినాధరెడ్డి తెలిపారు .

# బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు రిటైర్డ్ టీచర్ పి వెంకటేశ్వర్లు గారికి నివాళులు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



బద్వేల్ నియోజకవర్గము - పోరుమామిళ్ల టౌన్, ఉద్దికట్ట వీధి వాస్తవ్యులు, రిటైర్డ్ టీచర్ శ్రీ పొట్టి గారి వెంకటేశ్వర్లు గారు ఈరోజు పరమపదించడం అత్యంత విచారకరం.
ఆయన ఉపాధ్యాయుడిగా అనేక మందికి విద్యాబోధన చేసి, ఎంతో మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన గొప్ప గురువు. వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమైనవి.
ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ్హా=బ్రూ అదనపు సమన్వయకర్త శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినది.

# భూ సమస్యలపై దృఢమైన విశ్వాసంతో ప్రజలు పోరాడాలి.

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




2026 మార్చ్ 30వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం స్థానిక నాలుగు రోడ్ల కోడలి నుండి ప్రదర్శనగా వెళ్లి రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యు.యు.) సంయుక్తంగా భూ సమస్యలపై "మహా ధర్నా" నిర్వహించారు.
ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... భూ సమస్యలపై దృఢమైన విశ్వాసంతో ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ పేదల భూముల రక్షణ ప్రభుత్వ తక్షణ కర్తవంగా నేడు ముందుకు వచ్చిందన్నారు. గ్రామీణ ధనిక పెత్తందారులు ల్యాండ్ మాఫియాలుగా మారి పేదల భూములు కబ్జాలు చేస్తూ శాంతిభద్రల సమస్యలు సృష్టిస్తున్నారని అటువంటి అరాచకాలకు పాల్పడుతున్న వారి ఆగడాలపై అధికారులు అడ్డుకట్ట వెయ్యాలన్నారు. గ్రామీణ పేదల జీవనోపాధికి ముప్పు కలిగిస్తున్న పెత్తందారులపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కబ్జాదారులపై రెవెన్యూ టాస్క్ ఫోర్స్ ఏర్పాట్లు చేయాలని కోరారు. భూకబ్జాదారుల పై చర్యలు తీసుకొని బాధితులకు అండగా అధికారులు నిలవాలని కోరారు. పేదోళ్ల భూముల జోలికి వచ్చే భూకబ్జాదారులపై నాన్ బెయిలబుల్ కేసులు, పీ.డీ.యాక్ట్ లు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి గ్రామీణ వ్యవసాయ కార్మిక కుటుంబాల్లోని నిరుపేదలందరికి ప్రభుత్వ భూమి 2 ఎకరాలు పంపిణీ చేయాలని, ఉమ్మడి కుటుంబాల్లో ఉన్న పేదలకు విడివిడిగా 5 లక్షల రూపాయలతో పక్కా బిల్డింగులు, 3 సెంట్ల ఇంటి స్థలంలో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.
వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యు.యు.) జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ మాట్లాడుతూ... బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రభుత్వ భూమిని ప్రతి కుటుంబానికి పంపిణీ చేయాలని, 2006, 2007 అసైన్మెంట్ లబ్ధిదారులకు భూమి సర్వే చేసి భూమి హద్దు లు చూపించాలని డిమాండ్ చేశారు. పేదల అసైన్మెంట్ భూములు ఆక్రమించిన భూ కబ్జాకోరులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న భూములు, స్థలాలపై అక్రమంగా ఆన్లైన్ చేసే అధికారులపై చర్యలు చేపట్టాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు హరి, గోవిందు, ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ సుబ్బమ్మ సహాయ కార్యదర్శులు నాగరాజు నరసింహ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు లు రాహుల్, అజయ్ తదితరులు మాట్లాడారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని సుమారు 20 గ్రాముల ప్రజలు మహాధర్నాలో పాల్గొన్నారు.

# ప్రేమ, శాంతి, మానవత్వమే సూఫీ సంప్రదాయం యొక్క శాశ్వత సందేశం

**ఉదయం న్యూస్**



మైలవరం :-ప్రపంచంలో కొన్నిసార్లు విభేదాలు, ద్వేషం మరియు అపార్థాలు పెరుగుతున్న ఈ కాలంలో, సూఫీ సంప్రదాయం మనకు ఒక గొప్ప మరియు శాశ్వతమైన సందేశాన్ని అందిస్తుందని ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్ పీఠాధిపతి అత మొహమ్మద్ నిజాముద్దీన్ షాతాజ్ ఖాదరి (నిజాం బాబా) పేర్కొన్నారు. జంపని దర్బార్లో సోమవారం చాన్కేదస్ మహా సందర్భమున లంగర్ షరీఫ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ ప్రేమ, కరుణ, శాంతి మరియు సమస్త మానవుల ఐక్యత. సూఫీ సంతులు ఎప్పటినుంచో మానవ సమాజానికి చెప్పిన సత్యం ఇదే: దేవుని చేరుకునే నిజమైన మార్గం ద్వేషంలో కాదు, హింసలో కాదు; అది ప్రేమలో, దయలో మరియు మానవ సేవలో ఉందన్నారు.
ప్రపంచానికి ప్రేమ, కరుణ మరియు సోదరభావం అనే విశ్వవ్యాప్త సందేశాన్ని అందించిన సూఫీ మహనీయులు హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ గరీబ్ నవాజ్ (అజ్మీర్ షరీఫ్), హజ్రత్ సయ్యదినా గౌస్-ఏ-ఆజమ్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ మరియు హుజూర్ హజ్రత్ సయ్యద్ బాబా తాజుద్దీన్ ఔలియా నాగ్‌పూర్ షరీఫ్, పీరో ముర్షిద్ గురుదేవులు సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా, వారి దివ్య ఆశీస్సులతో ముర్షిద్ వంటి మహనీయులు మతం, జాతి, వర్గ భేదాలు లేకుండా అందరినీ ప్రేమతో ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వారి బోధనల ప్రధాన సారం కరుణ, వినయం, సేవ మరియు నిస్వార్థ ప్రేమ అన్నారు.
సూఫీ సంతుల బోధన ప్రకారం మానవ సేవే గొప్ప భక్తి అని పేదలకు సహాయం చేయడం, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, అవసరమైన వారికి తోడుగా నిలవడం వంటి సేవలు దేవుని దృష్టిలో అత్యంత పుణ్యకార్యాలుగా భావించబడతాయి అన్నారు.
రంజాన్ మాసంలో అస్తానా అతా-ఎ-బాఘ్-ఎ-సర్కార్ తాజుల్ ఔలియా దర్బార్, జంపన్నీ వద్ద అన్ని వర్గాల ప్రజలకు లంగర్ (ఉచిత అన్నదానం) 30 రోజులు నిర్వహించినట్లు తెలిపారు. మతం, జాతి, వర్గ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ భోజనం అందజేయడం ద్వారా నిజమైన సూఫీ సంప్రదాయం అయిన సేవ మరియు సోదరభావంను ప్రతిబింబిస్తుందన్నారు.
ఈ సేవా కార్యక్రమం ఆతా ముహమ్మద్ నిజాముద్దీన్ షా తాజ్ ఖాదరీ (ఆతా నిజాం బాబా) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.
సూఫీ బోధనలో ఒక గొప్ప సత్యం ఉందని "ప్రేమతో నిండిన పవిత్రమైన హృదయం దేవుని నిజమైన ఆలయం అన్నారు.
అందువల్ల ప్రతి మనిషి తన మాటలతో గాని, తన చేతలతో గాని ఎవరికీ హాని చేయకుండా, ప్రేమను పంచుతూ, సమాజంలో శాంతి మరియు ఐక్యతను పెంపొందించడానికి కృషి చేయాలన్నారు.
మహానుభావులైన సూఫీ సంతుల సందేశం మనందరికీ మార్గదర్శకం అని "ప్రేమ మార్గమే దేవుని మార్గం; మానవ సేవ చేసే వాడు దేవునికి అత్యంత సమీపంగా ఉంటాడు అని తెలిపారు.
ఈ పవిత్రమైన సందేశం సమాజంలో ప్రేమ, శాంతి, పరస్పర గౌరవం మరియు ఐక్యతను పెంపొందించడానికి ప్రతి ఒక్కరికి ప్రేరణ కావాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులు బాబా వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# యుద్ధం వద్దు - శాంతి ముద్దు

**ఉదయం న్యూస్ పాడేరు :**




స్థానిక డిగ్రీ కాలేజీలో ఆదివాసీ గిరిజన సంఘం, లిలిగిరిజన సమాఖ్య, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో "యుద్ధం వద్దు - శాంతి ముద్దు" అనే అంశంపై విస్తృత సెమినార్ నిర్వహించారు.
ఈ సెమినార్‌లో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నర్సా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామ్రాజ్య ఆధిపత్యం నశించాలి, యుద్ధాల ప్రభావం భారత సామాన్య ప్రజలపై భారం మోపుతుందని, స్వాతంత్ర్య విదేశాంగ విధానం (స్ట్రాటజిక్ ఆటానమీ / నాన్-అలైన్‌మెంట్ స్ఫూర్తి) అమలు ద్వారానే భారత ప్రయోజనాలు సాధ్యమవుతాయని నొక్కి చెప్పారు. సెమినార్‌లో మధ్యప్రాచ్యంలో (ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా సంఘర్షణ) మరియు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధాలు భారతదేశంపై తీవ్రమైన ప్రభావం పడింది.
భారత్ తన అవసరాలలో సుమారు 85-90% క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటుంది. యుద్ధాల వల్ల ఆయిల్ ధరలు \$100 బ్యారెల్‌కు చేరుకుంటే ఇంధన ధరలు పెరిగి ద్రవ్యోల్బణం తీవ్రమవుతుంది. రవాణా, పరిశ్రమలు, విద్యుత్ ఖర్చులు పెరిగి సామాన్యుల జీవన వ్యయం భారీగా పెరుగుతుంది. రూపాయి విలువ తగ్గి, కరెంట్ అకౌంట్ డెఫిసిట్ విస్తరిస్తుంది. +ఞా వృద్ధి 6.5-6.6%లికి పడిపోయే అవకాశం ఉంది. యుద్ధాల వల్ల ఎరువులు, వ్యవసాయ రసాయనాలు, ఎడిబుల్ ఆయిల్స్ (సన్‌ఫ్లవర్ ఆయిల్ వంటివి) ధరలు పెరుగుతాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో ఎరువుల సరఫరా లోపం వల్ల భారత వ్యవసాయం దెబ్బతిన్నట్లు, ప్రస్తుత సంఘర్షణలో కూడా ఇలాంటి ప్రమాదం ఉంది. ఆహార ధాన్యాలు, కూరగాయలు, పల్సెస్ ధరలు పెరిగి ఆహార ద్రవ్యోల్బణం మరింత తీవ్రమవుతుంది. పేదలు, ఆదివాసీలు, గిరిజన సమాజాలు ఎక్కువగా ఇబ్బంది పడతారు. ఆర్థిక సంక్షోభం వల్ల నిరుద్యోగం పెరుగుతుంది. కార్మికులు, విద్యార్థులు, గ్రామీణులు, ముఖ్యంగా ఆదివాసీ సమాజాలు ఆర్థిక ఒత్తిడికి గురవుతారు. సామాజిక అసమానతలు, దారిద్ర్యం మరింత పెరిగి అస్థిరత ఏర్పడవచ్చు.
సామ్రాజ్యవాద శక్తుల యుద్ధాల్లో భారత్ పాల్గొనకుండా,

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న జిల్లా వ్యాప్తంగా



## గ్రామసభల నిర్వహణకు పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని

## జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న గ్రామసభ కార్యక్రమం నిర్వహించి అన్ని శాఖలకు సంబంధించిన పథకాల అమలు పూర్తి వివరాలను గ్రామ సభలో ప్రజలతో పంచుకోవడం జరుగుతుంది కాబట్టి అన్ని శాఖలు పూర్తి వివరాలను గ్రామాల వారీగా సిద్ధం చేసి ఆయా మండలాల ఎంపీడీవోలకు పంపించాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్, సన్నబడ్లకు బోనస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర అన్ని పథకాల వివరాలను అందించడంతోపాటు లబ్ధిదారులచే సభలలో మాట్లాడించాలని అన్నారు. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ప్రైమరీ స్కూల్ నుండి ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం , ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ ఇంటర్మీడియట్ విద్యార్థులకు వాహనాల పంపిణీ తదితర కార్యక్రమాల గురించి కూడా చర్చించేందుకు అవసరమైన సమాచారం సేకరించాలని అన్నారు. అదేవిధంగా 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ మాసంలో నిర్వహించనున్న ఆరోగ్యం, రహదారి భద్రత, పిల్లల భద్రత మాదకద్రవ్యాలకు నో.. కార్యక్రమాలను కూడా నిర్వహించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రజావాణి ఫిర్యాదులు 225
ప్రజావాణి అర్జీలపై విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు.
సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా
ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తారని, ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 225 ఫిర్యాదులు వినతులు వచ్చాయి. సంబంధిత అధికారులు పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధుల వద్దకే స్వయంగా జిల్లా కలెక్టర్ వెళ్లి వినతి పత్రాలను స్వీకరించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సమస్యలను ఆలకించి తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ గృహ నిర్మాణశాఖ పిడి శ్రీనివాసు పలు అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు పట్టణం సోగనూరు రోడ్‌లో పెదలకు టిడ్కో గృహాల పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలోని సోగనూరు రోడ్ వద్ద నిర్మించిన టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే గారు, జాయింట్ కలెక్టర్ గారు, టిడ్కో ఎస్‌సి గారు, మున్సిపల్ కమిషనర్ గారు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గారు, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ గారు, ఏఎంసీ చైర్మన్, కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అపార్ట్‌మెంట్ గృహాలను ప్రారంభించారు.మొదటి దశలో భాగంగా 1008 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తూ మరో ముఖ్యమైన అడుగు ముందుకు వేసిందని ఎమ్మెల్యే గారు



తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా త్వరలోనే ఈ ప్రాంతంలో కమ్యూనిటీ షాపింగ్ కాంప్లెక్స్, కూరగాయల మార్కెట్, పాఠశాలలు, పార్కులు మరియు ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గారు వెల్లడించారు.గత వైసీపీ ప్రభుత్వం పేదలకు సంక్షేమం అందించకుండా టిడ్కో ఇళ్లను పంపిణీ చేయకుండా కోవిడ్ క్వారంటైన్ కేంద్రాలుగా ఉపయోగించి, తరువాత కేవలం పెయింటింగ్ పనుల పేరుతో ప్రజల ధనాన్ని వృథా చేసిందని ఆయన విమర్శించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ఎమ్మిగనూరు పట్టణంలోని 6వ వార్డు శివన్న నగర్ ప్రాంతాన్ని సందర్శించి "మన ఇల్లు -- మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం ఏవై. ఎం ఎల్ సి) మరియు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 650 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ?2.50 లక్షల విలువైన సబ్సిడీ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా గృహ నిర్మాణం పూర్తి చేసిన శ్రీమతి ముల్లా మెహరూన్ బీ గారి ఇంటిని ఎమ్మెల్యే గారు ప్రారంభించి, వారికి సాంప్రదాయ వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గారు, టిడ్కో ఎస్‌సి గారు, మున్సిపల్ కమిషనర్ గారు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గారు, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ గారు, ఏఎంసీ చైర్మన్, కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆప్కోలో విలీనం చేయొద్దు అంటూ ఐఏఎస్ అధికారికి ఫిర్యాదు వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఈరోజు కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ ఒ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ నూరుల్ ఖామర్ (ఐఏఎస్) గారిని ఎమ్మిగనూరు వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీని ఆప్కోలో విలీనం చేసే అంశంపై మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.బిఈ సందర్భంగా ఉద్యమ నాయకులు కామర్తి నాగేశప్ప గారు, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ గారు, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్ గారు, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ గారు, ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు మధు బాబు గారు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు జాయింట్ కలెక్టర్ గారికి నేతలు వివరిస్తూ ఎమ్మిగనూరు వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ చేనేతల ఆత్మగౌరవానికి, జీవనాధారానికి ప్రతీకగా నిలిచిన సంస్థ అని, డాక్టర్ పద్మశ్రీ మాచని సోమప్ప గారు స్థాపించిన ఈ సొసైటీ ద్వారా వేలాది కుటుంబాలు నేటికీ ఉపాధి పొందుతున్నాయని తెలిపారు. ఇలాంటి చారిత్రక, ఆర్థిక ప్రాధాన్యత కలిగిన సొసైటీని ఆప్కోలో విలీనం చేయడం వల్ల చేనేతలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.విలీనం జరిగితే కలిగే అన్యాయాలను వారు వివరిస్తూసొసైటీ స్వయం ప్రతిపత్తి పూర్తిగా కోల్పోతుందని, స్థానికంగా నిర్ణయాలు తీసుకునే అధికారం చేనేతలచేతుల్లో ఉండదని తెలిపారు.బి
చేనేత కార్మికులకు నేరుగా లభించే లాభాలు, ప్రోత్సాహకాలు తగ్గిపోవడంతో వారి ఆదాయం తీవ్రంగా పడిపోతుందని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వ వ్యవస్థ పెరగడంతో చేనేతలకు సరైన ధరలు అందక నష్టాలు పెరిగే అవకాశముందని చెప్పారు.స్థానిక అవసరాలకు అనుగుణంగా నడుస్తున్న ఉత్పత్తి, విక్రయ విధానాలు దెబ్బతింటాయని, సంప్రదాయ చేనేత రంగం బలహీనపడుతుందని తెలిపారు.బి
సొసైటీ ద్వారా లభించే ఉపాధి అవకాశాలు తగ్గి, వేలాది కుటుంబాలు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు.బిచేనేతల సంక్షేమానికి ఏర్పాటైన ప్రత్యేక పథకాలు అమలు కావడంలో అంతరాయం కలిగే అవకాశం ఉందని తెలిపారు.ఇది ముమ్మాటికీ చేనేతలపై ఆర్థిక, సామాజిక దాడి అని పేర్కొంటూ, ఈ నిర్ణయం వెనుక చేనేతల అస్తిత్వాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశం ఉందని విమర్శించారు.అలాగే, స్థానిక టిడిపి కూటమి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ఈ విలీన ప్రక్రియను సమర్థించడం బాధాకరమని, ఈ నిర్ణయాన్ని చేనేతలు, చేనేత నాయకులు మరియు మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక గారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు.ఈనెల 31వ తేదీన జరగబోయే సర్వసభ్య సమావేశంలో మూడవ అంశంగా ఉంచిన ఆప్కోలో విలీనం తీర్మానాన్ని తక్షణమే తొలగించాలని, అజెండా కాపీని సవరించాలని డిమాండ్ చేశారు. చేనేతల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశంపై ఇప్పటికే రేణుకమ్మ గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ శ్రీ నూరుల్ ఖామర్ (ఐఏఎస్) గారు, చేనేతల ఆందోళనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు చేనేత కార్మికులు, సొసైటీ సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట రామాలయంలో పూజలు చేయడం సంతోషంగా భావిస్తున్నా...

**కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**
**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

రాముని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం.. ఒంటిమిట్ట కోదండ రామస్వామి రామాలయంలో పూజలు చేయడం సంతోషంగా భావిస్తున్నానని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం అయినా ఒంటిమిట్టకు వచ్చిన సందర్భంగా సీతారాముల సమేత లక్ష్మణ స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు సాగర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యుడు అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఒకటవ తేదీ జరిగే కళ్యాణ వేడుకకు వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం



ఎంతో ప్రసిద్ధి గాంచిన ఒంటిమిట్టలో రైళ్ళకు స్టాపింగ్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే కోరాం

ఉంది..టీటీడీ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాల న్నారు..ఎంతో ప్రసిద్ధిగాంచిన ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ లో ప్రతి రైలు ఆపేలా చర్యలు తీసుకోవాల నీ ఆయన డిమాండ్ చేశారు ..ఇప్పటికే కేంద్ర రైల్వే శాఖ మంత్రిని పలుమార్లు కలిసి వినతిపత్రం అందించా నన్నారు..బ్రహ్మోత్సవాల సమయంలోనే కాకుండా మిగతా అన్ని రోజులు ఒంటిమిట్ట రైల్వే స్టేషన్లో ప్రతి రైలుకు స్టాపింగ్ కల్పించా లన్నారు.నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో ఒంటిమిట్ట కేంద్రంగా నియోజకవర్గ ఏర్పాటయితే బాగుంటుంద నీ..ఒంటిమిట్టకు ఉన్న చరిత్ర నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గ ఏర్పాటుకు ఆలోచించాల నీ పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవి నాష్ రెడ్డి పేర్కొన్నారు. ఎంపీ వెంట రాజంపేట ఎమ్మెల్యే ఆర్కేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్ ఇతర నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నంద్యాల నియోజకవర్గంలో ఘనంగా గృహ ప్రవేశోత్సవాలు

**లబ్ధిదారులకు ఇళ్లను అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల, మార్చి 30:- ఉదయం న్యూస్ ప్రతినిధి**

నంద్యాల నియోజకవర్గ పరిధిలోని రైతు నగర్‌లోని శిల్పా నగర్‌లో నిర్మించిన గృహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లబ్ధిదారులకు ఘనంగా పంపిణీ చేశారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 2,50,893 ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నంద్యాలలో నిర్వహించిన ఈ గృహ ప్రవేశోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇళ్లలో నివాసం ప్రారంభించిన కుటుంబాలతో ముచ్చటించి వారి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదవారికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. సొంతింటి కల నిజమైన ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి ఫరూక్ గారికి, ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, స్థానిక నాయకులు కోమలి హోటల్ మధు, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, లబ్ధిదారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో టీటీడీ ఆలయాల వైభవాన్ని తెలియజేసే ఫోటో ప్రదర్శన

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయాల సమగ్ర సమాచారాన్ని భక్తులకు టీటీడీ అందుబాటులో ఉంచింది.
ఒంటిమిట్టలోని పీఏసీకి ఎదురుగా టీటీడీ సమాచార విభాగం ఆధ్వర్యంలో ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శనలో ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయ చరిత్ర, ఆలయంలోని అద్భుత శిల్పకళా వైభవం, శిల్ప సంపదకు సంబంధించిన చిత్రాలను ప్రదర్శించారు. అలాగే జాంబవంతుడు, తాళ్లపాక అన్నమాచార్య విగ్రహాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా భక్తులకు అందుబాటులో ఉంచారు.అదేవిధంగా దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, నందలూరు సౌమ్యనాథస్వామి దేవాలయం, జమ్మలమడుగు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం వంటి ఆలయాలతో దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాల వివరాలను కూడా ప్రదర్శనలో పొందుపరిచారు.ప్రతి ఆలయానికి సంబంధించిన చరిత్ర, స్థాపన నేపథ్యం, ప్రత్యేకతలు, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతతో పాటు ఆయా ఆలయాలకు చేరుకునే మార్గాల వివరాలను సవివరంగా తెలియజేశారు. ఈ సమాచారం భక్తులకు భవిష్యత్తులో ఆలయ దర్శనాలకు ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు ఈ ప్రదర్శనను తిలకించి టీటీడీ ఆలయాల చరిత్ర, వైభవం, విశిష్టతలను తెలుసుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది.

# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య ! -

ఎండలు ముదురుతున్నాయి. ఇప్పుడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజాప్రయోజనం కనిపించదని తెలుసుకోవాలి. ఈ క్రమంలో ప్రజలు జాగరూకులై ఉండాల్సిందే. ఏటా ఎండాకలం అనగానే మంచినీటి సమస్య, సాగునీట సమస్యలు వస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పక్కా ప్రణాళికలు లేకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, తెలుగు రాష్ట్రాల్లోనూ సాగు,తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చివరి భూములకు నీరు అందక అప్పుడే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం అనేక జిల్లాల్లో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదు. జనాభా పెరుగుదల కారణంగా నీటి సరఫరా సమస్యలు వస్తున్నాయి. నీటి వనరులు లేని ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం నీరుగారి పోతోంది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమవు తుందని గుర్తించడం లేదు. భూమిలో బోర్లు వేసి నీటిని తోడుతున్నా, నీటిని రీఛార్జ్ చేయలేక పోతున్నాం. మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం. అని గుర్తించి అందుకు అనుగుణంగా గట్టి చర్యలు తీసుకోవడం లేదు. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరగడం లేదు. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. నీటి సమస్య ముందుగా బాధించేది మహిళలనే. ఇప్పటికీ ట్రైబల్ ఏరియాలో
నీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలకు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయిం పులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

## నవగ్రహ గణపతి నాగ బంధ ప్రతిష్ట కుంభాభిషేకం

**మైలవరం, (ఉదయం న్యూస్)**



మైలవరం లోని హాజీపేట లో వేంచేసి ఉన్న శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నవగ్రహ గణపతి నాగ బంధ ప్రతిష్ట కుంబాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణం ,గ్రామోత్సవం, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వేకువజామున వేద పండితుల ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణ లతో నవ విగ్రహ లు ప్రతిష్ఠించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలతో పాటు అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్వామివారి దేవస్థానం అధ్యక్షులు పరికల శ్రీనివాసరావు (డబ్బాల శ్రీను) ఆలయ అర్చకులు చంద్రశేఖర రావు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానానికి నగదు అందజేత....

**ఉదయం న్యూస్**



మైలవరం :- మండలంలోని చీమలపాడు గ్రామంలో శ్రీ దాసాంజనేయ స్వామి గుడి వద్ద శ్రీరామనవమి సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమానికి బొప్పన మహినాథ్ (ఎన్ఆర్ఐ) 20,000 నగదు అందించారు. ఈ నగదును విజయవాడ ఎడిసిపి లక్ష్మీనారాయణ చేతుల మీదగా గ్రామ పెద్దలు మరియు గుడి కమిటీ సభ్యులకు అందించారు. ఈ గ్రామంలో నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న బొప్పన మహినాథ్ (ఎన్ఆర్ఐ) కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి, విజయవాడ మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున్ యాదవ్, పర్స జమలయ్య, పామర్తి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి గా భాష

**రాయచోటి, మార్చి 30: (ఉదయం ప్రతినిధి)**




రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాని కార్యదర్శిగా రెడ్డి భాష ఎన్నికయ్యారు సోమవారం జరిగిన బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్నికలలోలి 110 ఓట్లకు 74 ఓట్లు రెడ్డి భాష సాధించారు.రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలం లోని రౌతు గుంట గ్రామానికి చెందిన రెడ్డి భాష నిజాయితీ నిబద్ధతతోనే 40 ఓట్ల మెజారిటీ సాధించారని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. 2026 2026-27 సంవత్సరానికి గాను జరిగిన న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా తన ప్రత్యర్థి పై 40 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన పి. రెడ్డి భాషాను రాయచోటి న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. రాయచోటి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని న్యాయవాదులు అందరి తరపున ప్రధాన కార్యదర్శి పి. రెడ్డి భాష ను ఘనంగా సన్మానించారు. గత 15 సంవత్సరాలుగా రాయచోటి బార్ అసోసియేషన్ ఆదాయ వ్యయాల రికార్డులను కచ్చితంగా వ్రాసిన చరిత్ర ఒక రెడ్డి భాషా కే దక్కుతుందని ఆయన అన్నారు. అందుకే న్యాయవాదులు అందరూ కూడా అతనిపై నమ్మకం ఉంచి రెండవ సారి కూడా ప్రధాన కార్యదర్శిగా 40 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలిపించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శి వి.సిద్దయ్య, ట్రెజరర్ కృష్ణమ , లైబ్రరీ సెక్రటరీ మహబూబ్జాన్ స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ టీవీ రమణ , న్యాయవాదులు శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజ్ కుమార్ రాజు ఆనంద్ కుమార్, టి ఈశ్వర్ హుమయున్ భాష, దేవేందర్ రెడ్డి ధనుంజయ్ కుమార్ ఉదయగిరి రామాంజులు వీరభద్రయ్య,ఎం రవిశంకర్ నిరంజన్, టీవీ రమణ, సుబ్బరాయుడు హరీష్, మల్లికార్జున నాగేంద్ర, ఇర్షాద్, రామచంద్ర, శివకుమార్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కొరకు అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం

మంత్రి నారా లోకేష్ ను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర దంపతులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి సమచితో స్థానం కల్పిస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను సోమవారం రోజున ఉండవల్లి లోని గల ఆయన నివాసం నందు ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీటీసీ వరలక్ష్మి లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మంత్రితో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థల యందు సరైన జీతాలు లేక ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వానికి రావలసిన సెస్సులు చాలా మొత్తంలో పెండింగ్ లో ఉన్నాయని,ఉమ్మడి జిల్లాల యందు చాలావరకు గ్రంథాలయ భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయని మంత్రికి ఆయన వివరించారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా గ్రంథాలయ సంస్థ అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఆయన మంత్రికి వివరించారు.పత్తికొండ నియోజకవర్గం లో 1983 సంవత్సరం నుండి తెలుగుదేశం పార్టీ కొరకు అంకితభావంతో పనిచేసిన టిడిపి నాయకులకు తగిన గుర్తింపు కల్పించి నామినేటెడ్ పదవులను అందజేయాలని మంత్రిని ఆయన కోరారు. పత్తికొండ నియోజకవర్గం నందు తెలుగుదేశం పార్టీ మొదటి సభ్యత్వాన్ని తన తండ్రి కుమ్మరి సుంకన్న స్వీకరించారని ఆయన మంత్రికు తెలియజేశారు.ఉమ్మడి జిల్లాల యందు గ్రంథాలయ సేవలు సరిగ్గా లేక చదువుకునే యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గ్రంథాలయ సంస్థను అభివృద్ధి పరచడం ద్వారా యువత చైతన్యవంతులుగా ఎదుగుతారని ఆయన మంత్రికి వివరించారు.దీనిపై స్పందించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర తెలియజేశారు.అదేవిధంగా ఉమ్మడి జిల్లాల యందు గ్రంథాలయాల యొక్క అభివృద్ధి కొరకు తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తుగ్గలి నాగేంద్ర తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వరలక్ష్మి తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



అర్జీలను వేగంగా పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ అదర్స్ సురభి ఆదేశించారు..
( నేడే సోమవారం) వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 35 దరఖాస్తులు వచ్చాయని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నరు. ముఖ్యమంత్రి. జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదునపు (స్థానిక సంస్థల) కలెక్టర్ కిమ్యా నాయక్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి ఆర్డీవో డి. సుబ్రహ్మణ్యం. వనపర్తి జిల్లా జెడ్పీ సీఈఓ యాదయ్య. వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు....

## సొసైటీని ఆప్కోలో విలీనం అసలు జరగదు..

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



. ఎమ్మిగనూరు పట్టణంలో వైసీపీ, మాజీ ఎంపీ బుట్టా రేణుక సొసైటీపై విష ప్రచారం చేస్తున్నారుచేనేత కళాకారులు ఎవరూ నమ్మవద్దువస్త్రాల బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి కేవలం మార్కెటింగ్ విలీనంసొసైటీ ఆస్తులకు ఎటువంటి సంబంధం లేదుబిచేనేత కళాకారులు బీవీ కుటుంబానికి గుండెకాయబి
ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పద్మశ్రీ మాచాని సోమప్ప స్థాపించిన వైడబ్ల్యుసిఎస్ (ఎమ్మిగనూరు వీవర్స్ కో ఆపరేటివ్)సొసైటీని ఆప్కోలో విలీనం చేస్తున్నారన్నది కేవలం తప్పుడు ప్రచారం అని.. ఆప్కోలో సొసైటీ విలీనం అసలు జరగదని, కేవలం బ్రాండ్ మార్కెటింగ్ విలీనం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. సోమవారం ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. సొసైటీని, చేనేత కళాకారులను ప్రభుత్వం మంచి చేయాలని చూస్తుంటే వైసీపీ సొసైటీపై విష ప్రచారం మొదలుపెట్టిందని మండిపడ్డారు. సొసైటీని అపోలో విలీనం చేస్తున్నారన్న ఆ పదం అసలే లేదని స్పష్టం చేశారు. చేనేత కళాకారులు తయారుచేసిన వస్త్రాల బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి మార్కెటింగ్ కోసమే విలీనం అని ఇది గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. దీన్ని మాజీ ఎంపీ బుట్టా రేణుకతో పాటు మరో కొంతమంది జతకట్టి సొసైటీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం సొసైటీలో చేనేత కళాకారులు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. బీవీ కుటుంబానికి చేనేతలు గుండెకాయ లాంటివారిని, వారికి చేతినిండా పని మంచి చేయడమే తమ లక్ష్యం అన్నారు. సొసైటీలో వేల సంఖ్యలో ఉన్న సభ్యులు కేవలం 250 మంది ఉన్నారని, సొసైటీ త్రిఫ్ట్ ఫండ్ వారికి మాత్రం ఇస్తుందని మిగతా వారిని ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. 2014-19 లో సొసైటీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా ట్రిబుల్ ఆర్ కింద 5 కోట్లు ఇచ్చిందని, భూమి వినియోగం కింద డబ్బులు డైవర్ట్ చేశారని తెలిపారు. చేనేత కళాకారులకు నేటి వరకు స్థలాల పొజిషన్ కూడా చూపించలేని స్థితిలో ఉన్నారన్నారు. తనపై, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్నారని ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు ఎవరు నమ్మరన్నారు. సొసైటీ ఆస్తులకు అప్పులకు మార్కెటింగ్ విలీనంకు అసలు సంబంధం లేదని, వైడబ్ల్యుసిఎస్ సొసైటీ పేరే యధావిధిగా కొనసాగుతుందని చేనేతలందరూ గమనించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సొసైటీలో పవర్ లూమ్స్, గద్వాల బ్రాండ్ పేరును వాడుతున్నారని, పద్మశ్రీ మాచాని సోమప్ప బ్రాండ్ ను దెబ్బతీస్తుంది ఎవరని ప్రశ్నించారు. సొసైటీలో శాశ్వత మెంబర్షిప్ అసలు ఇవ్వడం లేదని, రానున్న రోజుల్లో సభ్యుల మెంబర్షిప్ పెంచుతామని తెలిపారు. చేనేతల కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం మార్కెటింగ్ విలినమని, దీనిపై తప్పుడు సంకేతాలు ప్రజలు తీసుకెళ్తున్నారని అటువంటి తప్పుడు ప్రచారాలు అసలు నమ్మవద్దని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు కోరారు. మగ్గం నేసే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని తెలిపారు. ఇదంతా ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ఒక పూట కడుపు నింపి వారి జీవితాలను దెబ్బతీస్తున్నారని, అటువంటి వారిని ప్రజలు ఎక్కడ పెట్టాల్సింది అక్కడే పెట్టారన్నారు. చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తాము ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే బీవీ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, టీడీపీ చేనేత నాయకులు మాచానిఫ మహేష్, మాచాని శివశంకర్, బండా నర్సప్ప, జ్యోతి, దేవేంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంటల గ్రౌండ్లు ఎండిపోతుంటే. క్రికెట్ గ్రౌండ్లో పరుగులు పెడుతున్న అధ్యక్ష...శాసనసభ

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పంట ఎండిన పోయినా రైతులను వెంటనే ఆదుకోవాలి రైతులకు పరోక్షంగా సహాయం అందించాలి దీతీం పార్టీ డిమాండ్ ముమ్మాటికీ పరిపాలన అధికారుల నిర్లక్షము ఈ రోజు పరీద్ పూర్ గ్రామంలో రైతన్నలు పంటపొలాల ను కాపాడుకోవడానికి వారి సమస్యను ప్రభుత్వం వారికి విన్నపించడం జరిగింది ఎరువుల కోసం కరువు యాప్ ల ద్వారా కష్టంగా కొనుగోలు చేసి పంటను కాపాడుకుంటూ అప్పులు తెచ్చి పెట్టుబడిగా పెట్టి చేతికి వచ్చే సమయంలో ఎండిపోతుంటే..ఇక్కడి సమస్యపై కనీసం దృష్టి పెట్టకుండా.. పట్టణంలో క్రీడా విన్యాసాలు చేసి సోషల్ మీడియా లో ప్రచారం చేసుకుంటున్న అధ్యక్ష కనీసం వీళ్ళ విషయంలో పై ఎందుకు సప్పందించడం లేదు ఌతులకు నష్ట పరిహారం ప్రతి ఎకరాకు 50000 నష్టపరిహారం చెల్లించాలి లేదా వారి నీటి ఇబ్బందులు తీర్చాలి లేని పక్షంలో నిరసన కార్యక్రమం చెప్పడతాం నోట్... ఫార్వర్డ్ బ్యాచ్ సోషల్ మీడియా దేవరకద్ర బ్యాకెండ్ పర్సన్ పైడ్ బ్యాచ్ అని మాట్లాడి పించిన వ్యక్తులకు సవాల్.....పరీద్ పూర్ రిజర్వాయర్ కు ఎప్పుడు వస్తారో జరా సమయం ఇవ్వాలని చర్చ జరుపుదాం అని తెలియజేస్తూ గతంలో మీరు మాకు ఇచ్చిన పేమెంట్ వివరాలు వాటి స్క్రీన్ షార్ట్ లు ఇవ్వలని కోరుతున్నాను కార్యక్రమం లో సీసీకుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోట రాములు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బసిరెడ్డి సంతోష్ రెడ్డి గ్రామ నాయకులు, రైతులు రైతులు మొండి బురానప్ప. ప్యాట మల్లేష్. చర్లపల్లి గోవిందు. కటిక రాజక్ .తెలుగు వెంకటేష్. గిరామోని ఆంజనేయులు. పూజరి బుచప్ప. పూజరి మల్లేష్. రాసాలి పెద్ద బురణప్ప. నడిపి మల్లప్ప. పూజరి రంగప్ప.కర్నానా నర్సింహా.మొండి బాలరాజ్. గోండలి అనిల్ మరియు దీతీం మండల నాయకులు స్వామి. కెసిఆర్ నర్సింహా గిరామోని నర్సింహా. దీతీం ఆటో రఘు.గ్రామ యూత్ అధ్యక్షులు బైని బాలరాజ్. నర్సింహా రైతులకు మద్దత్తు గాఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమం లో గురు రాజారావు దేశాయ్

**నందవరం (ఉదయం న్యూస్)**



మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల చివరి ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే 'మన్ కీ బాత్' కార్యక్రమం 132వ ఎపిసోడ్ మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.స్థానిక మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధాని ప్రసంగాన్ని ఆలకించారు.ఈ సందర్భంగా మండల బిజెపి మండల కన్వీనర్ గురువు రాజారావు దేశాయ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి తన ప్రసంగం ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్న సామాజిక మార్పులను, పౌరుల విజయగాథలను ప్రపంచానికి చాటిచెబుతున్నారని కొనియాడారు.ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ మరియు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం వంటి అంశాలపై ప్రధాని ఇచ్చిన పిలుపు తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. బిజెపి పార్టీ కార్యాలయాల్లో టీవీలు, రేడియోల ద్వారా నాయకులు సామూహికంగా ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.నాయకులతో పాటు స్థానిక రైతులు, యువత పాల్గొని ప్రధాని సూచనలను ఆసక్తిగా విన్నారు.ప్రధాని మోదీ గారి 'మన్ కీ బాత్' కేవలం ఒక రేడియో కార్యక్రమం మాత్రమే కాదని, అది దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడిని భాగస్వామ్యం చేసే గొప్ప వేదిక అని స్థానిక నాయకులు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో యాజ మోర్చ మాజీ మండలాధ్యక్షులు కె శివ, డానియల్, బిజెపి సినియర్ నాయకులు టీవి మెకానిక్ శ్రీనివాసులు, బిజెపి మైనారిటీ నాయకులు ఆటో సుభాన్, మినల్ల, గని, రజక బిజెపి నాయకులు చాకలి హనుమన్న, చాకలి రామకృష్ణ మరియు బిజెపి సోసియల్ మీడియ కన్వీనర్ దండు వీరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శరవేగంగా మల్లేశ్వరం ఐ ల్యాండ్ లో కాటేజ్ ల నిర్మాణం.47.44 కోట్ల రూపాయలతో 30 కాటేజ్ ల నిర్మాణం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పనులను పరిశీలించిన జిల్లా పర్యాటక శాఖ కల్వరాల నరసింహ, గ్రామ సర్పంచ్ మధుగం బాలీశ్వరమ్మ నరసింహ.పెంట్లవెల్లి మండల పరిధిలోని మల్లేశ్వరం ఐ ల్యాండ్ లో ×ాూాజ× స్కీం ద్వారా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో 47.44 కోట్ల రూపాయల నిధులతో 30 కాటేజ్ ల నిర్మాణానికి సంబదించిన పనులను నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మరియు మల్లేశ్వరం గ్రామ సర్పంచ్ మధుగని నరసింహ పర్యవేక్షించారు.కాటేజ్ ల నిర్మాణం పనులు డిసెంబర్ చివరి నాటికీ పూర్తి అయి 2027 సంవత్సరం నుంచి పర్యాటకులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తాయని మల్లేశ్వరం ఐ ల్యాండ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారబోతుందని జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ గారు తెలియజేసారు.ఐ ల్యాండ్ లో కాటేజ్ ల నిర్మాణంతో ప్రముఖ పర్యాటక కేంద్రంగా మల్లేశ్వరం గ్రామాన్ని తీర్చిదిద్దడంలో సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు కి మల్లేశ్వరం గ్రామ సర్పంచ్ మధుగం బాలీశ్వరమ్మ నరసింహ యాదవ్ గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేసారు.

## పిడుగురాళ్లలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 30 :**



పేదలు, మహిళల సొంత ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కళ్ళలో ఆనందం చూడాలన్న లక్ష్యంతో సొంతింటి కల నెరవేర్చే దిశగా గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఏపీ టిట్కో (ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) మరియు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ( పీఎం ఏవై) ద్వారా నిర్మించి రాష్ట్ర వ్యాప్తంగా పంపిణికి సిద్ధం అయిన 2,50,893 (రెండు లక్షల యాభై వేల ఎనిమిది వందల తొంబై మూడు) గృహలను ఈరోజు నెల్లూరు జిల్లా నాయుడుపేట నందు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఏపీ టిడ్కో గృహలను పంపిణీ చేస్తున్న సందర్భంగా, గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణం, కొండమోడు కోనంకి రోడ్డు నందు నిర్మించిన టిడ్కో గృహల పంపిణీ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, అర్డివో మురళీకృష్ణ, టిడ్కో డి.ఈ సేతు బాబు, హోసింగ్ డి.ఈ బాలాజీ నాయక్, గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖరరెడ్డి, పిడుగురాళ్ల మున్సిపల్ కమీషనర్ ఇరువూరి శ్రీనివాసరావు మరియు సంబందిత గృహ నిర్మాణ అధికారులు పాల్గొని 2832 గృహాలు మంజూరు అవ్వగా 1296 గృహలను లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చెయ్యటం జరిగింది.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నందవరం(ఉదయం న్యూస్)**



మండలం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 ఏళ్లు పూర్తి చేసుకుని 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈరోజు నందవరం మండల కేంద్రంలో వివిధ గ్రామంలో పార్టీ శ్రేణులు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.జెండా ఆవిష్కరణ మండల పార్టీ కన్వీనర్ ఖాసిం వలి, వెంకట్ రామ్ రెడ్డి, పూల చింత బండే గురువు స్వామి మరియు ముఖ్య నాయకులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎన్టీఆర్ ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ కాసిం వల్లి మాట్లాడుతూ,తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ, నాలుగు దశాబ్దాలుగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోంది. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాం అని పిలుపునిచ్చారు. మండల టిడిపి ఆఫీస్ నందు పార్టీ పుట్టినప్పటినుంచి ఉన్నటువంటి సీనియర్ నాయకులకు పూలమాలవేసి సాలవుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగలదిన్నె ఈరన్న , డబ్బాఈరన్న, మస్తాన్, రహిమాన్, బడేసాబ్ వలి, డీలర్ బజారి, వీరారెడ్డి, లక్ష్మీకాంత్ నది కైరావడి వీరేష్ ,మిట్ట సోంపురం వీరేష్, వడ్డే గోపాల్, నరసప్ప, చంద్ర దావీద్, శంకరమ్మ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గుంతపల్లెలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం, బి.కోడూరు మండలం, గుంతపల్లె గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు శ్రీ నాభి శిలా గ్రామ దేవత పెద్దమ్మ తల్లి, పోతురాజు, శ్రీ పోలేరమ్మ తల్లి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సోమవారం హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన శ్రీరాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# డబ్బింగ్ షురూ



పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రస్తుతం ప్రొడక్షన్ పనుల్లో ఉంది. డబ్బింగ్ పనులకు శుభ ముహూర్తం కుదిరింది. తాజాగా డబ్బింగ్ కార్య క్రమాలు ఆరంభమయ్యాయి. పవన్ కళ్యాణ్ త్వరలో డబ్బింగ్ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ విషయాన్నీ మేకర్స్ వెల్లడించారు. గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు తారా స్థాయిలో ఉన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి ఎక్కడా రాజీ పడకుండా ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' గీతం శ్రోతలను ఉర్రూతలూగించింది. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన కీలక అప్డేట్లను త్వరలోనే నిర్మాతలు వెల్లడించనున్నారు. హరీశ్ తనదైన శైలిలో రాసిన పవర్‌ఫుల్ డైలాగ్స్‌కు పవన్ డబ్బింగ్ చెప్పనుండటంతో అభిమానుల్లో ఆసక్తి రెట్టింపైంది. ఈ చిత్రంలో శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూవీ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు డబ్బింగ్ పనులు కూడా మొదలుకావడంతో సినిమాను వేగంగా పూర్తిచేసి, విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 20 ఏళ్లు పూర్తి...







ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిన 'హ్యాపీ' చిత్రం విడుదలై నేటితో 20 ఏళ్లు పూర్తయింది. 2006 జనవరి 27న విడుదలైన ఈ సినిమా రెండు దశాబ్దాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ పోస్ట్‌ను పంచుకున్నారు. తన సినీ ప్రయాణంలో అత్యంత సంతోషాన్నిచ్చిన చిత్రాలలో 'హ్యాపీ' ఒకటని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ఎ. కరుణాకరన్‌కు, తన సహనటి జెనీలియాకు, విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అద్భుతమైన సంగీతంతో సినిమాకు ప్రాణం పోసిన యువన్ శంకర్ రాజాను, ఇతర సాంకేతిక నిపుణులను ఆయన ప్రశంసించారు. అలాగే, ఈ చిత్రాన్ని నిర్మించిన తన తండ్రి అల్లు అరవింద్‌కు, గీతా ఆర్ట్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎ.కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ అప్పట్లో మంచి విజయాన్ని సాధించింది. తెలుగులోనే కాకుండా మలయాళంలో కూడా 'హ్యాపీ' ఘన విజయం సాధించి, అక్కడ అల్లు అర్జున్‌కు బలమైన అభిమానగణాన్ని సంపాదించిపెట్టింది.

# ఎక్సలెన్స్ అవార్డు



మంచు మోహన్ బాబుకి అరుదైన గౌరవం దక్కింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక గవర్నర్ అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్‌ను లెజెండరీ యాక్టర్ డా. ఎం.మోహన్ బాబు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోల్‌కత్తాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ పురస్కారం దక్కింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఈ అవార్డును విశిష్ట అతిథుల మధ్య ప్రదానం చేశారు. తర్వాత సాంప్రదాయ ఎట్ హోమ్ రిసెప్షన్ జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్‌బాబు కుమారుడు, మా అధ్యక్షుడు విష్ణు మంచు, మా కోశాధికారి శివ బాలాజీ సందడి చేశారు. ప్రస్తుతం భారతదేశం అంతటా తెలుగు సినిమా హవా నడుస్తోంది. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక తెలుగు నటుడికి ఇటువంటి గౌరవాన్ని ప్రదానం చేయడం ఓ ప్రత్యేకతను చాటుకున్నట్లు అయింది. కళకు, కళాకారులకు హద్దులు ఉండవని, భాషా సరిహద్దులు ఉండవని, అంతా ఒక్కటే అనే గణతంత్ర దినోత్సవ సారాంశాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. మోహన్ బాబు ఈ అవార్డుని అందుకోవడంతో టాలీవుడ్ సెలెబ్రిటీలు, ఆయన అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు. మోహన్ బాబు దాదాపు 50 సంవత్సరాలకు పైగా తెలుగు సినీ పరిశ్రమలో విలన్, హీరో, తండ్రి పాత్రల్లో అదరగొట్టారు. 'కలెక్షన్ కింగ్'గా ప్రసిద్ధి చెందిన ఆయన, అనేక సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. తన సొంత బ్యానర్ పై ఎన్నో చిత్రాలను నిర్మించారు. సినిమాలతో పాటు సామాజిక సేవల్లో కూడా ముందుండి... పేద విద్యార్థులకు ఉచిత విద్య, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ ఎంతో మందికి సహాయం చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఈ అవార్డు దక్కడం తెలుగు సినీ పరిశ్రమకు, సామాజిక సేవకులకు గర్వకారణంగా నిలిచింది.



# చారిత్రక నవల

యూత్ ఐకాన్‌గా టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు విజయ్ దేవరకొండ కెరీర్ ప్రస్తుతం ఒడిదుడుకు మధ్య సాగుతోంది. 'పెళ్లి చూపులు'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, 'గీత గోవిందం'తో కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్న విజయ్, తన సహజమైన నటనతో పాటు యూత్‌ను ఆకట్టుకునే ఇమేజ్‌ను తెచ్చుకున్నాడు. అయితే ఇటీవల కాలంలో ఆయన నుంచి వచ్చిన సినిమాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించకపోవడం అభిమానుల్లో కొంత నిరాశను కలిగిస్తోంది. అయినప్పటికీ, విజయ్ మాత్రం కొత్త కథలు, విభిన్న నేపథ్యాలతో సినిమాలు చేస్తూ తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లో పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.



ఈ క్రమంలో విజయ్ దేవరకొండ 14వ సినిమాగా తెరకెక్కుతున్న ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ట్యాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' వంటి విభిన్న చిత్రాలతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రాహుల్ సాంకృత్యాయన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విజయ్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని పవర్‌ఫుల్ అవతారంలో చూపించి, సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేసింది. అంతేకాదు, 'మమ్మీ' ఫేమ్ హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లో ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడి కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి పెరిగింది.

ఈ మూవీకి ' రణబాలి ' అనే టైటిల్ ఖరారు చేసినట్లు ప్రకటించిన మేకర్స్ అందుకు సంబంధించి అదిరిపోయే గ్లింప్స్‌ని వదిలి అందరినీ సర్‌ప్రైజ్ చేశారు.

ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇది ప్రముఖ రచయిత బండి నారాయణస్వామి రచించిన రాయలసీమ చారిత్రక నవల 'శప్తభూమి' ఆధారంగా తెరకెక్కుతున్నట్లు వినిపిస్తోంది. 2017లో ప్రచురితమైన 'శప్తభూమి' నవల, 18వ శతాబ్దంలో రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా అనంతపురం వంటి కరువు ప్రాంతాల్లో జరిగిన సామాజిక, రాజకీయ పరిణామాలను హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరించింది.

ఆ కాలంలో అధికారంలో ఉన్న హండే రాజుల పాలన, పాలెగాళ్ల దౌర్జన్యాలు, దళిత బహుజన వర్గాల జీవన పోరాటాలు,

# ఫుల్ క్లారిటీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ హీరో–హీరోయిన్లుగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' పార్ట్–1 పాన్–ఇండియా స్థాయిలో భారీ సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందా? లేదా? అనే అనుమానాలు ప్రేక్షకులల్లో పెరుగుతున్న వేళ... నిర్మాత మిక్కిలినేని సుధాకర్ స్పష్టమైన అప్‌డేట్ ఇచ్చారు.

ఒక ప్రైవేట్ ఈవెంట్‌లో సుధాకర్ మాట్లాడుతూ... "దేవర 2 షూటింగ్ ఈ ఏడాది మే నెలలో ప్రారంభమవుతుంది. అలాగే ఈ సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేస్తాం" అంటూ స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ వ్యాఖ్యలు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌లో సంతోషాన్ని నింపాయి. గత కొన్ని నెలలుగా 'దేవర 2'పై ఎలాంటి అప్‌డేట్ రాకపోవడంతో, సీక్వెల్ రద్దు అవుతుందేమో అనే డౌట్స్ నెలకొన్నాయి. కానీ ఇప్పుడు నిర్మాత చేసిన ప్రకటనతో అనుమానాలు తొలగిపోయాయి.

కొరటాల శివ,ఎన్టీఆర్ కాంబినేషన్ ఇప్పటికే 'జనతా గ్యారేజ్', 'దేవర'తో బ్యాక్–టు–బ్యాక్ సూపర్ హిట్స్ ఇచ్చింది. ఇప్పుడు 'దేవర 2'తో హ్యాట్రిక్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సోషల్ మీడియాలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇప్పుడు జోష్‌లో ఉన్నారు."దేవర 2 కోసం వెయిట్ చేస్తున్నాం", "హ్యాట్రిక్ హిట్ ఖచ్చితం" అంటూ పోస్టులు పెడుతున్నారు.



# లెజెండరీ జర్నీ

పంజాబ్ నుంచి ముంబైకు వచ్చి, ఎలాంటి సినీ నేపథ్యం లేకుండానే స్టార్‌డమ్ సాధించిన నటుడు ధర్మేంద్ర. 1960ల్లో తన సినీ ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఆయన 'షోలే, ధరమ్‌వీర్, సీతా ఔర్ గీతా, చుప్కే చుప్కే' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించారు. మూడొందలకు పైగా చిత్రాల్లో నటించారు. హీరో అంటే కండలు తిరిగిన దేహంతో ఉండాలనే ట్రెండ్‌కు ఆయనే ఆద్యుడు. ఎంపీగా ప్రజా సేవలోనూ పాలుపంచుకున్నారు. ధర్మేంద్రకు పద్మ విభూషణ్ పురస్కారం దక్కడం పట్ల ఆయన సతీమణి హేమమాలిని హర్షం వ్యక్తం చేశారు. 1973 ఆయన కెరీర్‌లో అత్యంత లక్కీ ఇయర్‌గా నిలిచింది ఒక్క ఏడాదిలోనే ఎనిమిది బ్లాక్‌బస్టర్లు అందుకున్నారు. 1987లో వరుసగా ఏడు సూపర్ హిట్స్ సాధించి అరుదైన రికార్డులు నెలకొల్పారు. ఒకే ఏడాది తొమ్మిది హిట్ సినిమాల్లో నటించిన ఘనత కూడా ఆయన ఖాతాలోనే ఉంది. అప్పట్లో మూడు, నాలుగు షిఫ్టుల్లో పనిచేస్తూ నిరంతరం సినిమాల్లో బిజీగా ఉండేవారు. తొలుత రొమాంటిక్ పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ధర్మేంద్ర, 1970 తర్వాత యాక్షన్ హీరోగా ప్రత్యేక గుర్తింపు పొందారు. 'షోలే' తర్వాత ఆయన స్టార్ స్టేటస్ మరింత పెరిగింది. డూప్ లేకుండా స్టంట్స్ చేయడం ఆయన ప్రత్యేకత. అందుకే ఆయనను అభిమానులు 'హీ మ్యాన్', 'యాక్షన్ కింగ్' అని పిలిచేవారు. అయితే.. ఇటీవల ధర్మేంద్ర జీవిత కథను ఆధారంగా బయోపిక్ తెరకెక్కించాలనే ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఆయన "నా పాత్రకు సమానంగా నటించగల నటుడు ఇప్పటివరకు కనిపించలేదు" అని వినయంగా వాటిని తిరస్కరించారు.



# ఆ ఫీలింగ్ రాదు

తరుణ్ భాస్కర్ లీడ్‌రోల్‌లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు ఈ వెంచర్‌ను నిర్మిస్తుండగా, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 30న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈషా రెబ్బా మీడియాతో ముచ్చటించారు.

'ఇది రీమేక్. ఇలాంటి సినిమా నాకు రావడం చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమా ఒరిజినల్ నాకు చాలా ఇష్టం. అందులో హీరోయిన్ క్యారెక్టర్ నాకు చాలా నచ్చింది. ఇది అందరూ యూనివర్సల్‌గా కనెక్ట్ అయ్యే స్టోరీ. మన తెలుగు నేటివిటికి తగ్గట్టు కథలో, పాత్రల్లో చాలా మార్పులు చేశారు. ఇందులో ఉండే ఎమోషన్స్ అందరు కూడా కనెక్ట్ అయ్యేలాగా ఉంటాయి. సినిమా చూస్తున్నప్పుడు రీమేక్ అనే ఫీలింగ్ రాదు. ఇందులో అన్ని క్యారెక్టర్స్‌కి ఆడియన్స్ రిలేట్ అవుతారు. నాకు శాంతి క్యారెక్టర్ చేయడం చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ చేయాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నాను. కెరీర్‌లో ఒక్కసారైనా ఇలాంటి పాత్ర వస్తే చేయాలని అనుకునేదాన్ని. ఈ సినిమాకి హండ్రెడ్ పెర్సెంట్ ఎఫర్ట్ పెట్టాను. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇందులో మెయిన్ కాన్ఫ్లిక్ట్‌ని చాలా ఫన్నీగా అలాగే ఎంటర్టైనింగ్‌గా చెప్పడం జరిగింది. ఎక్కడ కూడా మెసేజ్ ఇచ్చినట్లుగా ఉండదు. తరుణ్ భాస్కర్ గారితో వర్క్ చేయడం చాలా హ్యాపీ.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.